RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 09, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 10 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## బెంగాల్‌లో బీజేపీ అద్భుత విజయం సాధిస్తుంది



బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

హల్దియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన

బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని మోదీ పేర్కొన్నారు

2లో

## ఐదు రోజుల జోరుకు బ్రేక్... భారీ నష్టాల్లో మార్కెట్లు



ఢిల్లీ: గత ఐదు రోజులుగా లాభాల జోరు చూపిన దేశీయ స్టాక్ మార్కెట్లకు గురువారం బ్రేక్ పడింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న చమురు ధరలు, అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణపై నెలకొన్న అనిశ్చితి ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపగా, సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. వివరాల్లోకి వెళితే, సెన్సెక్స్ 931.25 పాయింట్లు పతనమై 76,631.65 వద్ద ముగిసింది.

2లో

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్: ఈసీ



న్యూఢిల్లీ, : అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140),

2లో

# పొంగులేటి అవినీతి చిట్టా బయటపెట్టింది మేమే..

## - హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా

కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం



2

వనపర్తి జిల్లా,: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు..

# విద్యార్థులకు గుడ్ న్యూస్..
# మరో పథకానికి ప్రభుత్వం శ్రీకారం..!

ఖమ్మం జిల్లా, : కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని



2లో

- అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలి..
- రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి..
- సీతారామకు నిధులు కేటాయించాం..
- కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీ

## ఎందుకీ తొందరపాటు చర్య : స్టాలిన్

చెన్నై (తమిళనాడు) : లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిని అధికార పునర్వ్యవస్థీకరణగా ఆయన అభివర్ణించారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా నారీశక్తి వందన్ అధినియం ద్వారా పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలైతే ఉత్తరాది రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయి. లోక్‌సభలో దక్షిణ రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుంది అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డిఎంకె వ్యతిరేకం కాదు. అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇది సంస్కరణ కాదు. అధికారాన్ని పునర్నిర్మించడం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం



2

## పవన్ ఖేరా అరెస్ట్‌పై ఉత్కంఠ... తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు



2

## జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ గౌడ్ రియాక్షన్



2లో

హైదరాబాద్,: మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి..

## 'మావిగన్' అన్నాడు... ఇంకా నయం 'వాటికన్' అనలేదు: జగన్ పై చంద్రబాబు సెటైర్




2లో

అమరావతి: వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు సెటైర్ వేశారు. ఏపీ రాజధానిగా జగన్ 'మావిగన్' (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్‌ను ప్రతిపాదించడంపై ఎద్దేవా చేసిన చంద్రబాబు, "రాజధానిగా వాటికన్‌ను సూచించనందుకు సంతోషం" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా ఉంటుందని

# నీలాంటి సైకోలు వెయ్యి మంది అడ్డుపడ్డా
# అమరావతి నిర్మాణం ఆగదు

## - జగన్ పై చంద్రబాబు ఫైర్

- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- జగన్ వంటి సైకోలు ఎంతమంది వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదని స్పష్టం
- "ప్రజల ఆస్తులకు భద్రత, జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యం
- గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా సర్వనాశనమైంది
- నీలాంటి వెయ్యి మంది సైకోలు అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు" అని చంద్రబాబు సవాల్ విసిరారు



2లో

అమరావతి: బాపట్ల జిల్లా వేమూరులో నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇదే వేదిక నుంచి గత ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ వంటి సైకోలు ఎంతమంది వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదని స్పష్టం చేశారు. అటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన తమ ప్రభుత్వ దార్శనికతను ప్రజలకు వివరించారు. అధికారుల పనితీరును సమీక్షిస్తూనే, వేమూరు నియోజకవర్గానికి పలు అభివృద్ధి పథకాలను మంజూరు చేశారు.

భూ హక్కుపై తిరుగులేని భరోసా

భూమి అనేది ఆస్తి మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి జీవనాధారం, గౌరవం, భద్రత అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం ప్రజల భూములపై కన్నేసి, రికార్డులను తారుమారు చేసి, గ్రామాల్లో భూవివాదాలకు తెరలేపిందని ఆరోపించారు.

## జగన్ 'మావిగన్ జోకర్'గా మిగిలారు: షర్మిల




2లో

- జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు
- 'మావిగన్ జోకర్'గా మిగిలిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు
- కల్తీ మద్యం అమ్ముతూ 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు నడిపారు?"
- "వైఎస్సార్ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వైఎస్సార్"

## వైఎస్సార్ మరణం వెనుక జగన్ హస్తం నిజమే అనిపిస్తోంది: అచ్చెన్నాయుడు

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేటి పరిస్థితులు చూస్తుంటే... వైఎస్ రాజశేఖర రెడ్డి మరణం వెనుక జగన్ హస్తం ఉందంటూ గతంలో వ్యక్తమైన అనుమానాలు నిజమేనని నమ్మాల్సి వస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పదవీ వ్యామోహంతో జగన్ ఒక సైకోలా ప్రవర్తిస్తున్నారని, ఆయన నైజం చూస్తుంటే నాడు బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు వాస్తవమే అనిపిస్తోందని అన్నారు. ఒక వ్యక్తి ప్రవర్తన వల్ల కుటుంబం, సమాజం ఎలా నాశనమవుతాయో చెప్పడానికి జగన్ ఒక ఉత్తమ ఉదాహరణ అని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, "2009లో వైఎస్సార్ హెలికాప్టర్ ప్రమాదానికి గురైనప్పుడు రాష్ట్రమంతా ఆందోళనలో ఉంది. కానీ, ఆ సమయంలో జగన్ ఇతర రాష్ట్రాల్లో ఉండాల్సిన అవసరం ఏమొచ్చింది? వైఎస్ మరణవార్త నిర్ధారణ కాకముందే ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాల సేకరణ చేపట్టాల్సిన తొందర ఎందుకు వచ్చింది? వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని నాడు ప్రస్తుత వైసీపీ నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను మేం నమ్మలేదు. కానీ, ఇప్పుడు జగన్ నైజం, ఆయన ప్రవర్తన చూస్తుంటే అవే నిజమేమో అనిపిస్తోంది" అని అన్నారు. తండ్రి బతికి ఉంటే తాను సీఎం కాలేనని భావించిన జగన్, ఆయనను మానసిక క్షోభకు గురిచేశారని, అందుకే వైఎస్సార్ ఆయన్ను రాష్ట్టానికి దూరంగా

మిగతా..2లో

# బెంగాల్‌లో బీజేపీ అద్భుత విజయం సాధిస్తుంది

ఢిల్లీ: బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బీజేపీ అద్భుత విజయం సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. హల్దియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల క్రితం నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ ఓడిపోయారని గుర్తు చేశారు. ఈసారి రాష్ట్రమంతా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఇప్పుడు భవానీపూర్‌లో (మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు) కూడా అదే ఫలితం వస్తుందని అన్నారు. ఈ ఎన్నికలు బెంగాల్ అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఉపయోగపడే ఎన్నికలు అన్నారు. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోందని విమర్శించారు. ప్రైవేటు రంగాల్లో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ మోసాలు ప్రజల ముందు ఉంచుతామని మోదీ పేర్కొన్నారు. బెంగాల్ యువతను తృణమూల్ కాంగ్రెస్ ఎంతో మోసం చేసిందని, ఆ పాపాలు ఊరికే పోవని హెచ్చరించారు. బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రాగానే కేంద్ర పథకాలు ఇక్కడ అమల్లోకి వస్తాయని హామీ ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అన్యాయాలు, కుంభకోణాలపై విచారణ జరిపి, కారకులైన వారిని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. శరణార్థులకు ఆశ్రయమిస్తామని, కానీ చొరబాటుదారులను తరిమికొడతామని స్పష్టం చేశారు.

# ఐదు రోజుల జోరుకు బ్రేక్... భారీ నష్టాల్లో మార్కెట్లు

మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే, సెన్సెక్స్ 931.25 పాయింట్లు పతనమై 76,631.65 వద్ద ముగిసింది. నిఫ్టీ 222.25 పాయింట్లు నష్టపోయి 23,775.10 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సెషన్ ఆద్యంతం అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, లార్సెన్ అండ్ టుబ్రో వంటి దిగ్గజ షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి. ప్రధాన సూచీలు బలహీనపడినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మాత్రం కొంత నిలకడగా ఉన్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.25 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.20 శాతం చొప్పున స్వల్ప లాభాలతో ముగియడం గమనార్హం. రంగాల వారీగా చూస్తే, బ్యాంకింగ్ షేర్లు మార్కెట్‌ను కిందికి లాగాయి. మరోవైపు, మెటల్ స్టాక్స్ కొంత మద్దతునిచ్చి టాప్ గెయినర్‌గా నిలిచింది. అమెరికా పట్ల తీవ్ర అవిశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బఘేర్ ఘలీబాఫ్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లలో ఆందోళన పెంచాయి. కాల్పుల విరమణ ఒప్పందాలను అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ పరిణామాలతో ఐదు రోజులుగా కొనసాగుతున్న రూపాయి ర్యాలీకి కూడా బ్రేక్ పడింది. టెక్నికల్ పరంగా నిఫ్టీ 23,600 స్థాయికి దిగువకు పడిపోతే మరింత అమ్మకాల ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్: ఈసీ

మొదటి పేజి తరువాయి

గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాలోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# పవన్ ఖేరా అరెస్ట్‌పై ఉత్కంఠ... తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరాకు అరెస్ట్ నుంచి తాత్కాలిక ఊరట లభిస్తుందా లేదా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రినికి భూయాన్ శర్మపై పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేశారన్న కేసులో, తనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని కోరుతూ పవన్ ఖేరా దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు గురువారం తన తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ కె. సుజన శుక్రవారం ఈ తీర్పును వెలువరించే అవకాశం ఉంది. అసోం పోలీసులు నమోదు చేసిన కేసు నేపథ్యంలో, అక్కడి కోర్టులను ఆశ్రయించేందుకు వీలుగా తనకు ట్రాన్సిట్ యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేయాలని ఖేరా తన పిటిషన్‌లో కోరారు. ఖేరా తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, అసోం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. అయితే, అసోం అడ్వకేట్ జనరల్ దేవాజిత్ సైకియా ఈ వాదనలను వ్యతిరేకించారు. ఢిల్లీ నివాసి అయిన ఖేరా, హైదరాబాద్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ ఎందుకు దాఖలు చేశారో సరైన కారణాలు చూపలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రినికి భూయాన్ శర్మకు పలు విదేశీ పాస్‌పోర్టులు, విదేశాల్లో ప్రకటించని ఆస్తులు ఉన్నాయని పవన్ ఖేరా ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై అసోం పోలీసులు ఆయనపై పరువునష్టం, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర వంటి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 14 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఢిల్లీలోని ఖేరా నివాసానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేరు. మరోవైపు, హైదరాబాద్‌లోని ఆయన భార్య నీలిమ ఇంటి వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, అజ్ఞాతం నుంచి పవన్ ఖేరా ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఆయనపై, ఆయన భార్యపై వచ్చిన ఆరోపణలకు సీఎం సమాధానం చెప్పాలే తప్ప, పోలీసులను అడ్డుపెట్టుకోవడం సరికాదని అన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడనని, రాహుల్ గాంధీ సైనికుడిగా ప్రశ్నలు అడుగుతూనే ఉంటానని స్పష్టం చేశారు.


# విద్యార్థులకు గుడ్ న్యూస్.. మరో పథకానికి ప్రభుత్వం శ్రీకారం..!




మొదటి పేజి తరువాయి

తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# జీవన్ రెడ్డి ఎపిసోడ్‌పై మహేశ్ గౌడ్ రియాక్షన్



మొదటి పేజి తరువాయి

రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.

అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలి..

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# పొంగులేటి అవినీతి చిట్టా బయటపెట్టింది మేమే.. - హరీశ్‌రావు ఘాటు వ్యాఖ్యలు

వనపర్తి జిల్లా,: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు.

అవినీతి బాగోతాన్ని బయట పెట్టారు..

మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని




హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యంగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు.

నాదర్‌గుల్ భూములను రక్షించాం..

కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణ దారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

# ఎందుకీ తొందరపాటు చర్య : స్టాలిన్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో దెబ్బతీస్తోంది. చర్చలకు, జవాబుదారీతనానికి చైతన్యవంతమైన వేదికగా ఉండాల్సిన పార్లమెంటు.. వాటికి దూరంగా ఉంటుంది. ఎన్డీఏ ప్రభుత్వం ఇలాంటి చిత్తశుద్ధి పనులకు దూరంగా ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంటు సభ్యులకు మాట్లాడటానికి లేదా తమ ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి సరైన సమయం కూడా లభించని దశ నడుస్తోంది. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన 'కనిష్ట ప్రభుత్వం-గరిష్ట పరిపాలన' అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదారులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది అని స్టాలిన్ ఫైర్ అయ్యారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 సమాఖ్య సూర్తికి కూడా విరుద్ధం అని స్టాలిన్ అన్నారు. రాష్ట్రాల వాణిని విస్మరించి, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యబద్ధం కాదు. ఇది భారతదేశ సమాఖ్య, బహుళత్వ స్వరూపాన్ని దెబ్బతీసే ఏకపక్ష అధికార దుర్వినియోగం అని స్టాలిన్ నొక్కి చెప్పారు. ఈ పునర్విభజన ప్రక్రియ జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు శిక్ష మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. ఈ చర్య పార్లమెంటు ప్రాతినిధ్యాన్ని స్పష్టంగా వక్రీకరిస్తుంది. బిజెపి ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల అధికార సమతుల్యతనే మార్చేస్తుంది. ఉత్తరాది రాష్ట్రాలకే అధికారం అనుకూలంగా చేస్తుంది. దక్షిణాది రాష్ట్రాల గొంతును నొక్కేస్తుంది అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో కేంద్రంపై మండిపడ్డారు. ప్రముఖ రాజకీయ నేత సిద్ధరామయ్య నొక్కి చెప్పినట్లుగా.. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్నిర్మాణం అని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఉత్తరాది రాష్ట్రాలు రెట్టింపు సీట్లను పొందనున్నాయి. దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతం వద్దే



నిలిచిపోయింది. ఈ ప్రక్రియతో జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళం, తెలంగాణ వంటి రాష్ట్రాలను శిక్షించడం కంటే మరొకటి కాదు. సిద్ధరామయ్య, పినరయి విజయన్, రేవంత్‌రెడ్డిలతో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఈ చర్య సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, అధికారాన్ని కొన్ని ప్రాంతాల్లో కేంద్రీకరిస్తుందని సరిగ్గానే హెచ్చరించారు. నాలుగు రాష్ట్రాల్లో కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో నారీశక్తి వందన అధినియమ్‌కు సవరణ ఎందుకు తీసుకొచ్చారని స్టాలిన్ కేంద్రాన్ని ప్రశ్నించారు. రాష్ట్రాల ఎన్నికలు మధ్యలో ఉన్నప్పుడు దీర్ఘకాలిక నిర్ణయాన్ని ఎందుకు ముందుకు నెడుతున్నారు? 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు జరిగిన ప్రయత్నాల మాదిరిగానే ఇది కూడా ఎన్నికల కథనాలను మలచడానికి ఉద్దేశించిన మరో రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తోంది. ఇది ఎన్నికల లబ్ధి కోసం మోదీ ప్రభుత్వం పన్నిన రాజకీయ ఎత్తుగడని స్టాలిన్ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్‌లో క్రీమీ లేయర్ పరిమితి అంశాన్ని స్టాలిన్ ఈ సందర్భంగా ఎత్తిచూపారు. 2027 కులగణనకు ముందు జరిగిన కులగణన, జనాభాగణన, రిజర్వేషన్ ప్రక్రియను ఆయన విమర్శించారు. తాము ఓబిసిలు, సామాజిక న్యాయ పరిరక్షకులమని ప్రభుత్వం చేసే వాదనలు పూర్తిగా డొల్ల. అది ఓబీసీలకు, వారి న్యాయమైన వాటాను నిరాకరించింది. అభివృద్ధి చెందిన భారతదేశం అని ఉపన్యాసాలు ఇస్తూనే దశాబ్దాలుగా రూ.8 లక్షల క్రీమీ లేయర్ పరిమితిని తొక్కిపెట్టింది. ఓబిసి మహిళల ప్రాతినిధ్యానికి ఎలాంటి అర్థవంతమైన హామీని ఇవ్వడం లేదు. 2027లో జరగనున్న తొలి సమగ్ర కుల గణన ఫలితాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు సాగాలనే తొందరపాటు కేంద్రం చిత్తశుద్ధి లోపాన్ని మరింత బయటపెడుతుంది. ఇది సాధికారత కాదు. సంస్కరణ ముసుగులో ఉన్న బహిష్కరణ. నియోజకవర్గాల పునర్విభజనకు దేనిపైన ఏ లెక్కలపైన ఆధారపడుతుందనేది అస్పష్టంగా ఉంది. జనాభా నియంత్రణకు ముందు కాలం నాటి 1971 గణాంకాలపైనా, లేక 2021 జనాభా లెక్కలపైన ఆధారపడుతుందా? దేనిపైనా స్పష్టత లేదు. కేంద్రం ఇస్తున్న అస్పష్టమైన హామీలు అనుమానాలను మరింత పెంచుతున్నాయి. ఈ చర్య రాష్ట్రాలపై భారీ ఆర్థిక భారాన్ని మోపుతుంది. సరైన సంప్రదింపులు లేకుండానే శాసనసభలను విస్తరించడానికి లేదా పునర్నిర్మించడానికి బలవంతంగా నెట్టడానికి పూనుకున్న చర్య. ఇది సహకార సమాఖ్యవాదంపై ప్రత్యక్ష దాడి. ఇది సంస్కరణ కాదు. అధికారాన్ని కేంద్రీకరించడానికి, పార్లమెంటును బలహీనపరచడానికి, దక్షిణాదిని అణగదొక్కడానికి, సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించిన ఏకపక్ష రాజకీయ ప్రేరేపిత చర్య. ఈ అనవసరమైన తొందరపాటు ఎందుకు? అసలు లక్ష్యాలను ఎందుకు మారుస్తున్నారు? దీనివల్ల నిజంగా ఎవరు ప్రయోజనం పొందుతారు? ఈ ప్రశ్నలకు కేంద్రం నుంచి దేశానికి సమాధాలు కావాలి అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.


# నీలాంటి సైకోలు వెయ్యి మంది అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు - జగన్ పై చంద్రబాబు ఫైర్

మొదటి పేజి తరువాయి

గ్రామాల్లో భూవివాదాలకు తెరలేపిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సమస్యల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. "ప్రజల ఆస్తులకు భద్రత, జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో కోటి 12 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలను పకడ్బందీగా అందించే బాధ్యత తీసుకుంటున్నాం" అని ప్రకటించారు. కరెన్సీ నోట్లకు వాడే టెక్నాలజీనే కొత్త పాస్‌బుక్‌లకు వాడుతున్నామని, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్, డిజిటల్ లాక్ వంటి సదుపాయాలతో వీటిని ఎవరూ తారుమారు చేయలేరని భరోసా ఇచ్చారు. మూడు దశల్లో ఈ-కేవైసీ ద్వారా యజమానిని నిర్ధారించుకున్న తర్వాతే పాస్‌బుక్‌లు ఇస్తున్నామని, ఈ ప్రక్రియలో ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తున్నామని వివరించారు.

గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా సర్వనాశనమైందని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర విభజన కంటే దారుణమైన పరిస్థితులు గత ప్రభుత్వ హయాంలో నెలకొన్నాయని అన్నారు. "ఆడబిడ్డలకు రక్షణ లేదు, మాట్లాడాలంటే భయం. పరిశ్రమలు పారిపోయాయి, వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయి" అని విమర్శించారు. తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, వివేకానందరెడ్డి హత్య కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. "బాబాయిని చంపేసి ఆ నేరాన్ని నా మీద వేసి, నా చేతిలో కత్తి పెట్టి నరకాసుర రక్త చరిత్ర అంటూ వారి పత్రికలో రాశారు. ఇలాంటి పగటి వేషాలతో ప్రజలను ఏమార్చి గెలిచారు" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని ఒక 'సైకో పార్టీ'గా అభివర్ణించిన ఆయన, ప్రతిపక్షంలో ఉన్నా బెదిరింపులకు




పాల్పడుతున్నారని, ఇలాంటి రాజకీయాలు రాష్ట్రానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

అమరావతి మనందరి రాజధాని

అమరావతి నిర్మాణంపై తనకున్న నిబద్ధతను చంద్రబాబు పునరుద్ఘాటించారు. 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే, గత ప్రభుత్వం రాజధానిని నాశనం చేసిందని విమర్శించారు. అమరావతి రైతులు, మహిళలు పడిన కష్టాలను గుర్తుచేసుకున్నారు. "అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అని నిన్ననే కేంద్ర ప్రభుత్వం రాజముద్ర వేసింది. అయినా ఇంకా మూడు ముక్కలాట అంటున్నారు. నీలాంటి వెయ్యి మంది సైకోలు అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు" అని చంద్రబాబు సవాల్ విసిరారు. అమరావతి కేవలం రాజధానే కాదని, హైదరాబాద్ తరహాలో సంపద సృష్టించే కేంద్రమని, దానిని పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందని, వేల కోట్లు ఖర్చు చేసి దాన్ని మళ్లీ గాడిన పెట్టి, గోదావరి పుష్కరాలలోగా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు.

అధికారులకు క్లాస్.. అభివృద్ధిపై ఫోకస్

ఈ సభలోనే చంద్రబాబు అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించడం విశేషం. వేమూరు నియోజకవర్గంలో ఆర్టీసీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఇరిగేషన్ వంటి శాఖలు రాష్ట్ర సగటు కన్నా మెరుగ్గా పనిచేస్తున్నాయని అభినందించారు. అదే సమయంలో, రేషన్ పంపిణీ, వ్యవసాయం, మధ్యాహ్న భోజన పథకం, రోడ్లు, ఇసుక సరఫరా వంటి అంశాల్లో వెనుకబడిన అధికారులను వేదికపైనే నిలదీశారు. "ఇసుక ఉచితంగా ఇస్తుంటే, మీరు ప్రజలకు అందించకుండా చెడ్డపేరు తెస్తే ఎలా?" అని మైనింగ్ అధికారిని ప్రశ్నించారు. పనితీరు బాగోలేని శాఖలు వెంటనే గాడిన పడాలని, ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మరోవైపు, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని, సూర్యలంక బీచ్‌ను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

వేమూరుకు వరాల జల్లు

సభ ముగింపులో వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. బ్రాహ్మణ కోడూరు, కొల్లూరు వద్ద హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 25 కోట్లు, బట్టిప్రోలు-పెసర్లంక రోడ్డుకు రూ. 2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. లంక గ్రామాల్లో భూమి కోతను నివారించేందుకు రూ. 2.54 కోట్లతో గ్రోయిన్‌ల నిర్మాణం చేపడతామన్నారు. వేమూరులో కొత్త ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు, మూతపడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు కూడా హామీ ఇచ్చారు. వరద నష్టపరిహారం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా, తెలుగు జాతిని ప్రపంచంలోనే అగ్రగామి జాతిగా నిలబెట్టడమే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# 'మావిగన్' అన్నాడు... ఇంకా నయం 'వాటికన్' అనలేదు: జగన్ పై చంద్రబాబు సెటైర్

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. గురువారం బాపట్ల జిల్లా వేమూరులో జరిగిన ఓ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలే కాకుండా మొత్తం 49 పార్టీలు మద్దతిచ్చాయని, కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించిందని గుర్తుచేశారు. "గతంలో ఒక నాయకుడిని సైకో అనేవాళ్లం, ఇప్పుడు ఆ పార్టీ మొత్తమే సైకోగా మారింది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో అమరావతి మహిళలను, అసెంబ్లీలో తన భార్యను అవమానించిన వైసీపీ ఇప్పుడు మహిళల గౌరవం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని చంద్రబాబు విమర్శించారు. "ఒక సైకో ప్రవర్తనతో రౌడీ బ్యాచ్ పైశాచిక వాదనలు చేస్తోంది. మహిళలను వేధించారు. పత్రికపై దాడి చేశారు. వీటికి ఆ సైకో పార్టీ ఎలాంటి వివరణ ఇచ్చుకోలేని స్థితిలో ఉంది" అని అన్నారు. అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని, రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారంటూ వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం కలిపిన ప్రాంతమే సీఆర్‌డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) అనే విషయం తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. "విధ్వంసం చేసే వ్యక్తులు స్వేచ్ఛగా తిరిగితే రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఎలా ఉంటుంది? అలాంటి వారిని అరెస్టు చేయడానికి నాకు నిమిషం పట్టదు, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని హెచ్చరించారు. రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ మొదలైందని, విధ్వంసకర శక్తులను ఐక్యంగా ఓడించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

# వైఎస్సార్ మరణం వెనుక జగన్ హస్తం నిజమే అనిపిస్తోంది

మొదటి పేజి తరువాయి

అందుకే వైఎస్సార్ ఆయన్ను రాష్ట్రానికి దూరంగా బెంగళూరు పంపించారని స్వయంగా రోశయ్యే చెప్పిన విషయాన్ని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. "పదవీ వ్యామోహం ఉంటే సైకోలు తండ్రి, తల్లి, చెల్లి, బాబాయి అని కూడా చూడరని జగన్‌ను చూస్తే అర్థమవుతోంది. తండ్రి మరణంతో వచ్చిన సింపతీతో పార్టీ పెట్టి, 2014లో సీఎం అయ్యేందుకు ప్రయత్నించారు. వివేకాను ఎవరు చంపారో రాష్ట్రంలో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారు. ఇప్పుడు సొంత తల్లి, చెల్లే ఆయన అసలు నైజాన్ని బయటపెడుతున్నారు. తండ్రి ఇచ్చిన మాట నిలబెట్టమని అడిగిన కన్నతల్లినే ఇంట్లోంచి బయటకు పంపిన చరిత్ర జగన్‌ది" అని అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. "సీఎం పదవి కోసం కాంగ్రెస్‌పై దాడి చేశారు, బెయిల్ కోసం సోనియా కాళ్ల మీద పడ్డారు. అమరావతికి అంగీకరించి, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులంటూ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారు. ఇప్పుడు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడంతో 'మావిగన్' అంటూ కొత్త నాటకానికి తెరలేపారు. జిల్లాల మధ్య తగువులు పెట్టే ఈ ప్రతిపాదనను చూసి వైసీపీ నేతలే నవ్వుకుంటున్నారు" అని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రకు గత టీడీపీ ప్రభుత్వం ఏం చేసిందో కాలికి గజ్జె కట్టుకుని వివరిస్తానని సవాల్ విసిరారు. "అధికారంలో ఉన్న ఐదేళ్లు ఉత్తరాంధ్రకు ఏం చేశారని ఇప్పుడు మావిగన్ అంటున్నారు? పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. తన తల్లిలాంటి భువనేశ్వరి గారిని, అమరావతి మహిళలను, చివరికి కన్నచెల్లి షర్మిళ క్యారెక్టర్‌ను కూడా కించపరిచేలా మాట్లాడించిన జగన్‌కు ఆడవాళ్ల గురించి మాట్లాడే హక్కు లేదు. రాష్ట్ర ప్రజలకు జగన్ పిచ్చి చేష్టలు పూర్తిగా అర్థమయ్యాయి. ఆయన ఇక

# జగన్ 'మావిగన్ జోకర్'గా మిగిలారు: షర్మిల

అమరావతి: వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసి, సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్.. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ కేవలం వైఎస్సార్ పేరును ఉపయోగించుకున్నారో తప్ప, ఆయన ఆశయాలకు వారసుడు కాలేకపోయారని విమర్శించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చేపట్టిన 'ప్రజా ప్రస్థానం' పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్సార్ సాగించిన 1457 కిలోమీటర్ల పాదయాత్ర, కాంగ్రెస్‌ను రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకమని ఆమె గుర్తుచేశారు. ఆనాటి పాదయాత్ర నేటి అభివృద్ధికి నిర్వచనంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "వైఎస్సార్ ఐడియాలజీ నిజంగా వైసీపీలో ఉంటే, జగన్ గారు సీఎం అయ్యి కూడా జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదు? 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ నినాదాన్ని వాడుకుంటూ, సంపూర్ణ మద్యపాన నిషేధం అని హామీ ఇచ్చి, కల్తీ మద్యం అమ్ముతూ 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు నడిపారు?" అని నిలదీశారు. వైఎస్సార్ జీవితకాలం వ్యతిరేకించిన బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా ఎలా మారారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా క్రైస్తవ మైనారిటీలపై దాడులు జరుగుతున్నా వైఎస్సార్ వారసుడిగా జగన్ ఎందుకు ఖండించలేదని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్ హయాంలోనే సంక్షేమానికి అసలైన అర్థం లభించిందని షర్మిల అన్నారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీ రుణాలు, 108/104 సేవలు వంటి ప్రతి పథకం ప్రజల కన్నీళ్ల నుంచి పుట్టిందేనని కొనియాడారు. వైఎస్సార్ ఐడియాలజీ బతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనేనని, ఆయన ఆశయాలు మళ్లీ కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. వైఎస్సార్ అభిమానులందరూ హస్తంతో జతకట్టాలని, ఆనాటి సంక్షేమ పాలనను మళ్లీ తీసుకొద్దామని పిలుపునిచ్చారు. "వైఎస్సార్ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వైఎస్సార్" అని ఆమె పునరుద్ఘాటించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## గో ఆరాధన ఉద్యమానికి ప్రతి ఒక్కరి మద్దతు అవసరం

**ఈ నెల 27న తహసీల్దార్ కార్యాలయాల్లో వినతుల అందజేత...**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ :జాతీయస్థాయిలో చేపట్టిన గో ఆరాధన ఉద్యమానికి ప్రతి ఒక్క హిందువు మద్దతు ఎంతో అవసరమని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.అఖిల భారత గో సమ్మాన్ అభియాన్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....భారతీయ సంస్కృతి రాజ్యాంగానుసారంగా అహింసా మార్గంలో గో సంరక్షణ కొరకు ఆరాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.ప్రధానంగా దేశంలో సంపూర్ణ గోహత్య నివారణ చేయడం,గోవును దేశమాతగా ఆరాధ్యనీయ దేశదేవతగా గుర్తించాలన్నారు.అలాగే గో పరిరక్షణ చట్టం,బోర్డును తీసుకురావాలని అన్నారు.వీటిని సాధించేందుకు ఈ నెల 27న జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో గో సమ్మాన్ అభియాన్ ప్రతినిధులు అనిల్ గోపాల్,కుషాల్ దాస్,భూపాల్ సింగ్,వీహెచ్ పీ గో రక్ష విభాగం తెలంగాణ ప్రాంత కృషి ప్రముఖ్ ధాత్రిక రమేష్,ఇందూరు గో సేవా సమితి అధ్యక్షుడు వీరమల్లి రమేష్,లక్ష్మీ కాంతం,యాదగిరి,రజినీకాంత్,వెంకటరమణ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలు మానుకోండి

**: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

**అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**రైతులకు అండగా ఉంటామని భరోసా**

**తప్పకుండా ఆదుకుంటామని స్పష్టీకరణ**

**ఇప్పటికే అధికారుల ద్వారా సర్వే చేయించాం**

**రైతులు అధైర్యపడొద్దు**

**రైతులు బాధల్లో ఉన్నారు..ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేయొద్దు**

**దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**ప్రతిపక్షాల తీరుపై ధ్వజం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ :ఇటీవల అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతును తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి తెలిపారు.గురువారం డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో రైతుల పంట పొలాలను ఎమ్మెల్యే సందర్శించారు.ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఎవరు కూడా అధైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అన్నారు.పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే స్థానిక వ్యవసాయ,విద్యుత్,రెవిన్యూ శాఖల అధికారుల ద్వారా పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.ఈ నెల 4 వ తేదీన అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి నియోజకవర్గంలోని రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయని తెలిపారు.అదేరోజు తక్షణమే వ్యవసాయ,విద్యుత్,రెవెన్యూ అధికారులతో మాట్లాడి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.నష్టానికి సంబంధించిన వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు.కానీ ప్రతిపక్ష బీజేపీ నాయకులు అనవసరపు రాద్ధాంతం చేస్తూ..చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.తమది రైతు ప్రభుత్వమని రైతులు కష్టాల్లో ఉంటే తప్పకుండా వారికి అండగా ఉంటామని చెప్పారు.ఘటన జరిగి కొన్నిరోజులు కూడా కాకముందే బీజేపీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతులు బాధల్లో ఉంటే వారికి అండగా నిలవాల్సింది పోయి చిల్లర రాజకీయాలు చేయడం హేయమైన చర్యని విమర్శించారు.నల్ల చట్టాలు తెచ్చి వేలాదిమంది రైతులను పొట్టనబెట్టుకున్న బీజేపీకి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మరెక్కడా లేవన్నారు.ఇదిలా ఉంటే పంట నష్టం విషయమై ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రితో చర్చించినట్లు తెలిపారు.తప్పకుండా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో దాదాపు 2 వేల పైచిలుకు ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. డిచ్ పల్లి మండలం సుద్దపల్లి,ధర్పల్లి లోని రామడుగు,దమ్మన్నపేట, తండాలు, సిరికొండ మండలాల్లో పంట నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులు అధైర్యపడకుండా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి పోసాని శ్రీనివాస్,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,పార్టీ నాయకులు మునిపల్లి పెద్ద సాయి రెడ్డి,మునిపల్లి సాయి రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వాసు బాబు,ఉమ్మాజి నరేష్, హన్మండ్లు, రాంచందర్ గౌడ్, శ్యాం సన్, అంబర్ సింగ్ ఆయా గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : సర్పంచ్ ఆశేల్లి విజేత - వాసుదేవ్ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం 09 గురువారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొక్కొండ గ్రామంలో ఉపాధిహామీ పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆశేల్లి విజేత - వాసుదేవ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, పేద ప్రజలకు ఇబ్బందిగా మార్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంలో మేము సైతం అంటూ గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి వారికి మేము అండగా ఉంటామని తెలుపుతూ మహాత్మా గాంధీ ఉపాధి చట్టం మార్పును ఎట్టి పరిస్థితుల్లో మేము సహించేది లేదని, అందుకు ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని, మోడీ సర్కార్ మొండిగా వ్యవహరించి పేద ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కార్యక్రమాలను తీసుకురావద్దని గతంలో ఉన్న మాదిరిగానే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు, అనంతరం కొక్కొండ గ్రామ సర్పంచ్ ఆశేల్లి విజేత - వాసుదేవ్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల కళ్ళలో ఆనందం, నెలకొన్నదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పుట్టి విక్రమ్, మురాడి ప్రభాకర్, తలారి మల్లేష్, కె భాలేష్, రవి, యం ప్రసాద్, మరియు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురాడి యాదయ్య, దమ్మని సత్తయ్య, తలారి ప్రవీణ్, పాండు, మరియు ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు.

## వికారాబాద్‌లో మున్సిపల్ కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం

**పాల్గొన్న గడ్డం అనన్య విక్రమ్ సింహ రెడ్డి**



వికారాబాద్ 09ఏప్రిల్ నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వికారాబాద్‌లో మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మున్సిపల్ కార్మికులకు వైద్యులు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కోసం ప్రతి రోజు ఉదయం నుంచి కష్టపడే మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉండి ప్రజల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని పేర్కొన్నారు. “పట్టణ పరిశుభ్రత మీ బాధ్యత మీ ఆరోగ్యం మా బాధ్యత” అనే సందేశాన్ని ఈ శిబిరం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**: సర్పంచ్ బీసబోయిన రాజు**



గజ్వేల్ నియోజకవర్గం 09 గురువారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా ములుగు మండలం శ్రీ రామ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బీసబోయిన రాజు ఉపాధిహామీ పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, పేద ప్రజలకు ఇబ్బందిగా మార్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంలో మేము సైతం అంటూ గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి వారికి మేము అండగా ఉంటామని తెలుపుతూ మహాత్మా గాంధీ ఉపాధి చట్టం మార్పును ఎట్టి పరిస్థితుల్లో మేము సహించేది లేదని అందుకు ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని, మోడీ సర్కార్ మొండిగా వ్యవహరించి పేద ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కార్యక్రమాలను తీసుకురావద్దని గతంలో ఉన్న మాదిరిగానే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు, అనంతరం శ్రీ రామ్ పూర్ గ్రామ సర్పంచ్ బీసబోయిన రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల కళ్ళలో ఆనందం, నెలకొన్నదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాజల కుమార్, వార్డ్ మెంబర్లు కాయిత శ్రీకాంత్, గుంటి శివరాములు, భూదమ్మ, జయమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి భిక్షపతి, ఉపాధ్యక్షులు ఆనంగాళ్ల రాజు, ఎందల బాబు మరియు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు. పాల్గొన్నారు

## గురుదోట్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం




వికారాబాద్ 09ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం గురుదోట్ల గ్రామ పంచాయతీలో గ్రామాభివృద్ధికి మరొక ముఖ్యమైన అడుగు పడింది. గ్రామ సర్పంచ్ ఎస్. రాములు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా గ్రామ కోఆర్డినేటర్ బాలరాజు, వార్డు సభ్యులు జయ రాములు మరియు కృష్ణ పాల్గొని పనులు విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు. గ్రామ పంచాయతీ పెద్దలు, గ్రామ ప్రజలు కూడా హాజరై సర్పంచ్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కలుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ఆర్‌పివి జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాదిక్ అలీ**

**- మలక్‌పేట పార్లమెంట్ పరిధిలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని సందర్శించిన ఆర్‌పివి బృందం**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్‌లోని మలక్‌పేట పార్లమెంట్ పరిధిలోని ఫరాకాలనీ, రోజ్‌ల్యాండ్ కాలనీ, గ్రీన్‌ల్యాండ్ కాలనీ, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ఓటరు పరిశీలన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్‌ఓలు), ఆశా వర్కర్లు కలిసి ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు నమోదు, వివరాల సవరణ, ధృవీకరణ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మస్జిద్-ఏ-ఖుబా పరిసర ప్రాంతంలో ఎస్.ఐ.ఆర్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పివి) ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు చేసుకొని ఓటు హక్కును కోల్పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకునే దిశగా ప్రతి పౌరుడు చైతన్యంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. యువత, మహిళలు, కొత్తగా అర్హత పొందిన ఓటర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, చిరునామా మార్పులు, పేర్లలో పొరపాట్లు, కుటుంబ సభ్యుల నమోదు వంటి అంశాలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్-ఏ-ఖుబా సదర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ముఫ్తీ మహమ్మద్ అహ్మద్, రఫీ అహ్మద్, మోసిన్ అలీ, మహమ్మద్ రఫీ అహ్మద్, బదియుద్దీన్, సోహెల్ అహ్మద్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేలకొండ పల్లి, కూసుమంచి అధ్యక్షులు ఎస్.కే. సుభాన్, ఎం.డి. కలీం తదితరులు పాల్గొన్నారు.

## 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు గడువు ఏప్రిల్ 16 వరకు పొడిగింపు


**: ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకం ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు నవీన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు తమ దరఖాస్తులన్ స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా (ఇంటర్నెట్/మీసేవ కేంద్రాల ద్వారా) ఆన్లైన్‌లో సమర్పించాలని, ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఏప్రిల్ 16 లోపు సంబంధిత పత్రాలు జతచేసి సమర్పించాలని సూచించారు.గడువులోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవని, జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు ఆ ప్రకటనలో కోరారు.

## పదవ తరగతి విద్యార్థులకు లంచ్ హాట్ బాక్స్‌లు పంపిణీ



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దొడ్డా వరప్రసాదరావు, ప్రమీలారాణి దంపతులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న 46 మంది విద్యార్థిని, విద్యార్థుకు ఎనిమిది వేల రూపాయల విలువైన హాట్ ప్యాక్ లు పంపిణి చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖాధికారి



కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వరప్రసాద్ దంపతులను అభినందించారు. వరప్రసాద్ తను పనిచేసిన ప్రతి పాఠశాలలోని పై తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇలా ఇస్తూ ఉండటం అందరకు తెలిసినదే అని అన్నారు. గత సంవత్సరం కూడా విద్యార్థులందరకు స్టీల్ బాటిల్స్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రావు, కిరణ్ కుమార్,సూర్య ప్రకాశ రావు, లలిత,వేదన, సరస్వతి, చంద్ర శేఖర్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ముందుండాలి

**ధన్పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే...**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ :సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు.ధన్పాల్ లక్ష్మీ బాయి,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పీఎల్ఎంఎస్ పెట్రోల్ బంక్ ఎదురుగా అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నగరవాసుల సౌకర్యార్థం అంబలి పంపిణీ చేస్తున్నామన్నారు.ఎండ దెబ్బ,వేడి నుంచి అంబలి ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు.కేంద్రాన్ని గత 12 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని,నాలుగేళ్లుగా తమ ట్రస్ట్ సహకరిస్తుందని పేర్కొన్నారు.ప్రధానంగా గ్రామీణులు అధిక సంఖ్యలో వస్తారని,వారికి ఆసరాగా ఉంటుందనే ఉద్దేశ్యంతో అంబలి పంపిణీ చేపట్టినట్లు చెప్పారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.కార్యక్రమంలో అంబలి కేంద్ర ప్రతినిధి పార్శి రమేష్,కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీ నారాయణ,బట్టు రాఘవేందర్,జ్యోతి మురళి,బంటు ప్రీతి ప్రవీణ్,మల్కాయి మహేందర్,మఠం పవన్,మల్లేష్ యాదవ్,కల్పె అర్చన చిరంజీవి,ఎర్రం ప్రభాకర్,గజవాడ ఆగమయ్య,మంచొల్ల రామస్వామి,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలి

**: మేయర్ పునుకొల్లు నీరజ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 31వ వార్షిక మహాసభను ఖమ్మంలోని పసుమర్తి ఫంక్షన్ హాల్ (కిమ్స్ హాస్పిటల్ ఎదురుగా, బీకే బజార్)లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యుల సంక్షేమం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అంశాలపై చర్చించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వైద్యుల సమస్యలను తెలియజేసి పరిష్కారం కోసం కృషి చేస్తానని మేయర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు, సింగ్ నరసింహారావు, వడ్డెబోయిన నరసింహారావు, పీవీ కృష్ణ, ఎస్కే అలీ, పి సుబ్బారావు, కే యూ భాస్కర్, ఎండి వై పాషా, కే భాస్కర్ తదితరులు, పలువురు వైద్యులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు గెలుచుకున్న “వనజీవి రామయ్య” చిత్ర బృందానికి మేయర్ నీరజ శుభాకాంక్షలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం అటవీ శాఖ, వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో “వనజీవి రామయ్య” చిత్రం బృందానికి సన్మాన కార్యక్రమం గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డు (మొదటి ఉత్తమ షార్ట్ ఫిల్మ్) అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. “వనజీవి రామయ్య” చిత్రం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తూ విశేష గుర్తింపు పొందిందని అన్నారు. చిత్ర బృందం కృషిని అభినందిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ కి రూ.1 లక్ష ఫిక్స్డ్ డిపాజిట్ (ఎఫ్ డీ) అందజేశారు. ఈ కార్యక్రమంలో సినిమా ప్రదర్శనతో పాటు చిత్ర బృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (జేసీ), జిల్లా అటవీ అధికారి, నగర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పలువురు అధికారులు, సినీ ప్రేమికులు, ఖమ్మం కళాకారులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
### : సర్పంచ్ మమత - కనకయ్య యాదవ్



గజ్వేల్ నియోజకవర్గం 09 గురువారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా ములుగు మండలం అచ్చాయి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బురకల మమత - కనకయ్య యాదవ్ ఉపాధిహామీ పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, పేద ప్రజలకు ఇబ్బందిగా మార్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంలో మేము సైతం అంటూ గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి వారికి మేము అండగా ఉంటామని తెలుపుతూ మహాత్మా గాంధీ ఉపాధి చట్టం మార్పును ఎట్టి పరిస్థితుల్లో మేము సహించేది లేదని అందుకు ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని, మోడీ సర్కార్ మొండిగా వ్యవహరించి పేద ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కార్యక్రమాలను తీసుకురావద్దని గతంలో ఉన్న మాదిరిగానే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు, అనంతరం అచ్చాయి పల్లి గ్రామ సర్పంచ్ బురకల మమత - కనకయ్య యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల కళ్ళలో ఆనందం, నెలకొన్నదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ - స్వామి, వార్డు మెంబర్లు శివ, వినోద్, సత్తయ్య, మమత - రాజు, లక్ష్మీ - నర్సింలు, కొమ్ము కృష్ణ, భూపాల్ రెడ్డి, వెంకటేష్, మరియు ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు.

## ఇంద్రరమ్మ చీరలను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ హాజరై అర్హులైన మహిళలకు ఇంద్రరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు, 200 కరెంటు ఇంద్రరమ్మ చీరల పంపిణీ కూడా అందులో భాగమేనని తెలిపారు. ప్రతి అర్హులైన మహిళకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాదే అమృతమ్మ సతీష్ ,మాజీ కార్పొరేటర్ దాదె ధనలక్ష్మి , డివిజన్ నాయకులు అహద్, అబ్బాస్, అజీమ్, రవి, గోపి, మల్లికార్జున్,దాదె రవికిరణ్, హాలీమా, కామా ప్రసాద్, జానీ, కేకేసి ఆటో నగర అధ్యక్షులు సతీష్, జైసన్ తదితరులు పాల్గొన్నారు.

## చలో గజ్వేల్ కరపత్రం విడుదల
### ఏప్రిల్ 14న అంబేద్కర్ జ్ఞాన ర్యాలీ ని జయప్రదం చేయండి.
### జాలిగామలో ఉత్సాహంగా సాగిన కార్యక్రమం

గజ్వేల్, నియోజకవర్గం ఏప్రిల్ 09 గురువారం 2026 : నేటి శుభోదయ :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్




బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలను పురస్కరించుకుని, గజ్వేల్ నియోజకవర్గంలో "ప్రతి అడుగు అంబేద్కర్ వైపు" అనే నినాదంతో నిర్వహించతలపెట్టిన 'చలో గజ్వేల్' కార్యక్రమ కరపత్రాన్ని గురువారం జాలిగామ గ్రామంలో ఘనంగా విడుదల చేశారు. గజ్వేల్ మండల పరిధిలోని జాలిగామ గ్రామంలో సర్పంచ్ సునీత ఆంజనేయులు గౌడ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాచపురం బాలనర్సయ్య, జయంతోత్సవాల సమన్వయ కమిటీ నాయకులు బైరం శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14న నిర్వహించబోయే అంబేద్కర్ 'జ్ఞాన ర్యాలీ'ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. గజ్వేల్ కోట మైసమ్మ దేవాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ భారీ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. రాజ్యాంగ రూపశిల్పి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆ రోజున "ప్రతి ఒక్కరి అడుగు అంబేద్కర్ వైపు" పడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాలిగామ వార్డు సభ్యులు చిట్యాల ఎల్లం, రసముల కరుణాకర్, జయంతోత్సవ కమిటీ సభ్యులు సొక్కం సురేష్, నానం గిరి పాల్గొన్నారు. అలాగే జాలిగామ గ్రామ నాయకులు గంగాల సురేందర్, గంగాల మల్లేశం, డప్పు కరుణాకర్, చిట్యాల స్వామి, మాచపురం స్వామి, డప్పు ఎల్లం, డప్పు శీను, గంగాల మహేష్, డప్పు నాగరాజు, నరసింహులు, మాచపురం నరేష్, మాచపురం మల్లయ్య, మాచపురం పెంటయ్య, గంగాల భాను, చిట్యాల పోచయ్య, ఇమ్రాన్, గౌటి మహేష్, బండి శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అవకాశం
### : జిల్లా ఉపాధి అధికారిణి మాధవి
### - ఏప్రిల్ 30 దరఖాస్తుల చివరి తేదీ
### - జూలై 8 నుండి 17 వరకు ఇంటర్వ్యూలు నిర్వహణ

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టిఓఎంసిఓఎం) ద్వారా జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి యన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన నర్సింగ్ అభ్యర్థులకు విదేశీ ఉద్యోగావకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు, మొత్తం 90 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జూలై 8 నుండి 17 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి అని పేర్కొన్నారు.జీఎన్ఎం / బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, వయస్సు 22 నుండి 38 సంవత్సరాల మధ్య ఉండాలని, జీఎన్ఎం అభ్యర్థులకు కనీసం 3 సంవత్సరాల అనుభవం అవసరమని తెలిపారు. అదేవిధంగా నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు జర్మన్ భాషలో బి 1 స్థాయి వరకు శిక్షణ అందించబడుతుందని, ఏ2 స్థాయిలో 70 శాతం మార్కులు సాధించిన వారు తదుపరి దశకు అర్హులవుతారని, బి1 లేదా బి2 స్థాయి జర్మన్ భాష సర్టిఫికెట్ కలిగిన అభ్యర్థులను ఫాస్ట్ ట్రాక్ కార్యక్రమంలో పరిగణిస్తారని, పూర్తి చేసిన తరువాత జర్మనీలో ఉద్యోగ నియామకం జరుగుతుందని తెలిపారు. కనీస వేతనం గుర్తింపు పొందే వరకు 2300 యూరోలు (సుమారు రూ 2.2 లక్షలు), గుర్తింపు అనంతరం 2800 యూరోలు (సుమారు 3 లక్షలు) వేతనం నెలకు అందిస్తారని తెలిపారు.

అదనంగా వసతి, ఆరోగ్య బీమా వంటి సదుపాయాలు కల్పించబడతాయని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం 9440051581, 9440049645, 9440052081 ఫోన్ నంబర్ల యందు సంప్రదించాలని, స్రవతీ కి ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులను పంపవచ్చని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో సూచించారు.

# పోటీ నుంచి తప్పుకున్న కాంగ్రెస్
### - బారామతిలో సునేత్రా ఏకగ్రీవం
### - సంప్రదాయం కంటిన్యూ



మహారాష్ట్ర, నేటి శుభోదయ ::: మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బారామతి ఉప ఎన్నిక పోటీ నుంచి కాంగ్రెస్ వైదొలిగింది.దీంతో డిప్యూటీ సీఎం సునేత్రా పవార్ ఏకగ్రీవంగా గెలుపుకు మార్గం సుగమం అయింది. జనవరి 28న జరిగిన విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ మరణంతో బారామతి నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఈ స్థానం నుంచి అజిత్ పవార్ సతీమని సునేత్ర పోటీ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ ఆకాశ్ మోర్ ను బరిలోకి దింపింది. ఈ నెల 23న జరగాల్సి ఉన్న పోలింగ్ కోసం కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థి తరపున ప్రచారం సైతం ప్రారంభించింది. అయితే అజిత్ పవార్ గౌరవార్థం పోటీ నుంచి తమ అభ్యర్థిని ఉపసంహరించుకోవాలని వివిధ రాజకీయ పక్షాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తప్పు కుంటున్నట్లు మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు హర్షవర్ధన్ సప్కల్ స్పష్టం చేశారు. గురువారం ఎన్సీపీ చీఫ్ పార్టీ అధినేత శరద్ పవార్, ఎంపీ సుప్రియా సూలే, ఎమ్మెల్యే రోహిత్ పవార్ సహా ఎన్‌సిపి (ఎస్‌పి) నాయకులు ఉప ఎన్నికలో పోటీ చేయవద్దని తమ పార్టీకి మరోసారి విజ్ఞప్తి చేశారని ఈ నేపథ్యంలో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు సప్కల్ వెల్లడించారు.

### - సంప్రదాయం కంటిన్యూ

అయితే నిన్న ఉప ఎన్నికలో తనకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకునేలా చూడాలని కోరుతూ సునేత్రా పవార్ కాంగ్రెస్ చీఫ్‌తో మాట్లాడారు. మహారాష్ట్రలో ఒక ప్రముఖ నేత మరణించినప్పుడు, వారి కుటుంబ సభ్యులు పోటీలో ఉంటే ఇతర పార్టీలు అభ్యర్థులను నిలబెట్టకుండా గౌరవించే సంప్రదాయం ఉంది. ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ కాంగ్రెస్ చివరి నిమిషంలో వెనక్కి తగ్గింది. కాంగ్రెస్ తప్పుకోవడంతో, అధికార మహాయుతి (ఎన్‌సిపి - అజిత్ పవార్ వర్గం) అభ్యర్థిగా ఉన్న సునేత్రా పవార్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఇప్పటికే శరద్ పవార్ నేతృత్వంలోని ఉద్ధవ్ థాకరే శివసేన కూడా పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించగా తాజాగా కాంగ్రెస్ సైతం పోటీ నుంచి తప్పుకోవడంతో మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతికి రెండు అధునాతన కంప్యూటర్లు వితరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: చైతన్య సారథి ట్రస్ట్, వాసిరెడ్డి ఉనికి ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి కంప్యూటర్ ల్యాబ్ కు ఉనికి యొక్క తల్లిదండ్రులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాసరావు, లెక్చరర్ కృష్ణవేణి దంపతులు గురువారం రోజు రెండు అధునాతన కంప్యూటర్లను వితరణగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతికి అందించడం జరిగింది. గతంలో ఉనికి తాను పొదుపు చేసిన డబ్బులు నుండి పాఠశాలలో 11 కంప్యూటర్ లు తో ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోపిల మార్కు, వ్యయామ విద్య ఉపాధ్యాయులు షేక్ రంజాన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ నీ నియమించి విద్యార్థులు కి కంప్యూటర్ విద్య నీ వాసిరెడ్డి శ్రీనివాసరావు అందించడం అభినందనీయం. పాఠశాలకు కంప్యూటర్లను అందించిన ఉనికి, వారి తల్లిదండ్రులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
### : సర్పంచ్ లక్ష్మీ - నర్సయ్య



గజ్వేల్ నియోజకవర్గం 09 గురువారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా ములుగు మండలం జప్తి సింగాయ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ - నర్సయ్య ఉపాధిహామీ పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, పేద ప్రజలకు ఇబ్బందిగా మార్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంలో మేము సైతం అంటూ గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి వారికి మేము అండగా ఉంటామని తెలుపుతూ మహాత్మా గాంధీ ఉపాధి చట్టం మార్పును ఎట్టి పరిస్థితుల్లో మేము సహించేది లేదని అందుకు ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని, మోడీ సర్కార్ మొండిగా వ్యవహరించి పేద ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కార్యక్రమాలను తీసుకురావద్దని గతంలో ఉన్న మాదిరిగానే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు, అనంతరం జప్తి సింగాయ పల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ - నర్సయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల కళ్ళలో ఆనందం, నెలకొన్నదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,ఆంజనేయులు, చింటూ, సత్యనారాయణ మరియుఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు.

## బలానికి అనుగుణంగా డివిజన్లలో పోటీకి సిద్ధం ఎం డి సలాం




ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం నగరంలో గల త్రీ టౌన్ ప్రాంతంలో 29,30,వ డివిజన్లలో సీపీఐ విస్తృత పర్యటనలో భాగంగా గురువారం పలు డివిజన్లలో గల వీధుల్లో ఇంటి ఇంటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు ఎం డి సలాం మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా త్రీ టౌన్ ప్రాంతాన్ని మెరుగు పరచలేక పోయాయని, పువ్వాడ నాగేశ్వరరావు శాసన సభ్యులుగా ఉన్న కాలంలో ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేయడంతో పాటు ఆనాడు వాడ వాడలా చేతి పంపులను వేయించి ప్రజలకు మంచి నీటి ఇబ్బంది లేకుండా చేశారు. కానీ ఇప్పటి పరిస్థితులు చూస్తుంటే ఒక రోజు వస్తే మూడో రోజు పంపు వస్తుందో రాదో తెలియని పరిస్థితి అనేక సందర్భాల్లో త్రీటౌన్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులని కేటాయించి ఆ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్రీ టౌన్ ప్రాంతంలో బలమైన డివిజన్లలో సీపీఐ పోటీకి సిద్ధం గా ఉన్నదని ప్రజల అభిప్రాయం మేరకు 29,30 డివిజన్ లలో పర్యటిస్తున్నామని సలాం అన్నారు.త్రీ టౌన్ ప్రాంత అభివృద్ధి కొరకు సీపీఐ అనేక పోరాటాలు చేసింది, చేస్తూనే ఉంటుంది అని తెలిపారు . సీపీఐ త్రీ టౌన్ కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ త్రీ టౌన్ ప్రాంతం వెనుకబడటానికి గల కారణం ఈ పాలక వర్గాలదేనని,నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కాలవ ఒడ్డు, శివాలయం నుంచి గ్రేయిన్ మార్కెట్ రోడ్ ని పెంచడం కోసం అనేక సార్లు మార్కింగ్ చేశారు. ఈ ప్రజా ప్రతి నిధులకి దమ్ము లేక చేయలేకపోయారని కమ్యూనిజం బలో పేతమైతే భూర్జువా విధానాలు చెల్లవని కమ్యూనిస్టు పార్టీ సీపీఐ త్రీ టౌన్ ప్రాంతంలో మరో చరిత్ర లిఖిస్తుందని శశిధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహా కార్యదర్శి




భూక్యా రవీందర్,32వ డివిజన్ కార్యదర్శి దోనవాన్ సురేష్, లింగయ్య, బేబీ, లావణ్య, వీరమ్మ, లక్ష్మి, సాగర్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
### : సర్పంచ్ ముత్యం రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 09 గురువారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా ములుగు మండలం బొల్లారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ముత్యం రెడ్డి ఉపాధిహామీ పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యవేక్షించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి, పేద ప్రజలకు ఇబ్బందిగా మార్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంలో మేము సైతం అంటూ గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి వారికి మేము అండగా ఉంటామని తెలుపుతూ మహాత్మా గాంధీ ఉపాధి చట్టం మార్పును ఎట్టి పరిస్థితుల్లో మేము సహించేది లేదని అందుకు ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని, మోడీ సర్కార్ మొండిగా వ్యవహరించి పేద ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కార్యక్రమాలను తీసుకురావద్దని గతంలో ఉన్న మాదిరిగానే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్ చేశారు, అనంతరం బొల్లారం గ్రామ సర్పంచ్ ముత్యం రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల కళ్ళలో ఆనందం, నెలకొన్నదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కష్టాలు-కావాలనే గ్యాస్ కొరతను సృష్టిస్తూ బ్లాక్ లో అమ్ముతున్నారు
### - గ్యాస్ కోసం ఎండ లో పడిగాపులు.



ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూర్ మండల ప్రజలను గ్యాస్ కొరత తీవ్రంగా వేధిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ల కొరత లేదని పదేపదే నొక్కి చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితులు కనిపించడం లేదు . ప్రజలు రోజు ,రోజుకి గ్యాస్ కష్టాల ఎదుర్కొంటున్నారు. గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజలు గంటల తరబడి ఎండను సైతం లెక్క చేయకుండా క్యూ లైన్ లో నిలబడి లోడ్ కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అయినప్పటికీ గ్యాస్ సిలిండర్లు అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందని వాపోయారు. దేవుని దర్శించుకోవడానికి భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండటం చూసాం. కానీ ఈనాటి పరిస్థితులలో గ్యాస్ సిలిండర్ల కోసం క్యూలైన్ లో బారులు కడుతున్నారు .ఈ సందర్భంగా " నేటి శుభోదయ" ప్రతినిధితో నూకలంపాడు గ్రామానికి చెందిన గోవర్ధన్ మాట్లాడుతూ.... మేము ఉదయం ఆరు గంటల నుంచి గ్యాస్ సిలిండర్ల కోసం ఎండలో నిల్చుని ఉన్నాం. అయినప్పటికీ లోడు రాలేదని, వచ్చినా గ్యాస్ దొరుకుతుందో లేదో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ బుక్ చేసుకున్న వస్తుందన్న గ్యారెంటీ కూడా లేదని తెలిపారు. కొందరు దళారులు కావాలనే గ్యాస్ కొరతను సృష్టిస్తున్నారని ,దీంతో బ్లాక్ లో 1600 నుంచి 2000 రూపాయల వరకు అమ్ముతున్నట్లు తెలిపారు. కొందరికి గ్యాస్ లేదని చెబుతూ మరికొందరికి అయితే ఇంటికే తీసుకొచ్చి రాత్రి వేళ గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.గ్యాస్ కోసం రోజుకు వంద నుంచి 150 మంది వరకు ఎదురుచూస్తున్నారు అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. క్యూ లైన్ లో నిలుచున్న గ్యాస్ సిలిండర్ అందటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారం రోజుల క్రితం బుక్ చేసుకున్నప్పటికీ ఇంతవరకు గ్యాస్ రాలేదని దీంతో కట్టెల పొయ్యి పైనే ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు తెలిపారు. హాస్టల్లో సైతం గ్యాస్ కొరతతో కట్టెల పై నే ఆధారపడాల్సి వస్తోంది. గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్లో అమ్మకుండా చూడాలని పలువురు అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి ప్రజల గ్యాస్ కష్టాల తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మొక్కజొన్న కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




చింతకాని, నేటి శుభోదయ ::: మొక్కజొన్న కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని జిల్లా బిఆర్ ఎస్ అనుబంధ రైతు సంఘం నాయకులు మంకెన రమేష్ విమర్శించారు. జిల్లా బిఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మొక్కజొన్న రైతుల సమస్యల పై ధర్నా నిర్వహించారు. ప్రతి గ్రామంలో కల్లాలలోనే మొక్కజొన్న కొనుగోలు చేయాలని, ఎకరానికి 26 క్వింటాళ్ల నిబంధన ఎత్తివేసి, 40-50 క్వింటాళ్ల కొనాలన్న డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ బాబ్జీ ప్రసాద్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు నాయకులు మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు పోనుగోటి రత్నాకర్, గురజాల హనుమంతరావు, కోమట్ల గూడెం, తిర్లాపురం సర్పంచ్ లు కొండూరి పరిశుద్ధ రావు , చాపలమడుగు వీరబాబు, రైతుబంధు గ్రామ అధ్యక్షులు మాజీ గడ్డం శ్రీనివాసరావు, నన్నక కోటయ్య , ఆకుల చంద్రయ్య, పిన్నెల్లి శ్రీనివాసరావు, యువజన అధ్యక్షులు నేరడ గ్రామ అధ్యక్షులు చెవుల వెంకటప్రసాద్ నర్సింపురం అధ్యక్షులు నన్నక నర్సింహారావు , నన్నక గోవిందరావు, నామవరం మాజీ సర్పంచ్ కొండలు, గాంధీనగర్ అధ్యక్షులు కొండలు , బసాపురం మాజీ సర్పంచ్ సోమా నాగేశ్వరావు, పలనీడి కొండలు, చింతకాని పిఏస్సీ మాజీ డైరెక్టర్ అంజయ్య , చింతకాని మత్స్యకార సంఘం అధ్యక్షులు జలగబోయన కృష్ణ , రేపల్లెవాడ ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ , తిరుమలపురం ఉప సర్పంచ్ గోగుల నరసింహారావు, యువజన నాయకులు కోపూరి నవీన్, ఎస్.కె మేరా సాబ్ , ఆదినారాయణ, అల్లిక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ

**1- ప్రమాదాలు జరగకుండా రింగ్ ఏర్పాటు చేయండి**
**2 - సైడ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సహకరించండి**
**3- 24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిగా విస్తరించండి**
**4- గ్రామంలోనీ మట్టి రోడ్లకు సిసి రోడ్లు మంజూరు చేయండి**
**5- బోనకల్ చెరువుకు కట్టకు రక్షణ గోడ ఏర్పాటు చేయండి**
**6- రైల్వే బ్రిడ్జి కింద ప్రమాదాలు జరగకుండా మెట్లను ఏర్పాటు చేయండి**
**7- ఆర్ఓబి బ్రిడ్జిపై లైటింగ్ ను ఏర్పాటు చేయాలి**
**బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ**

బోనకల్, ఏప్రిల్ 08 ::బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బోనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, గ్రామంలో ఉన్న పలు సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియజేస్తూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

### ప్రమాదాలు జరగకుండా రింగ్ ఏర్పాటు చేయండి




బోనకల్ గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న సినిమా హాల్ సెంటర్‌లో నిత్యం జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో, అక్కడ వెంటనే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని , ముఖ్యంగా వాహనాల రాకపోకలు అధికంగా ఉండే ఈ ప్రదేశంలో రోడ్డు మధ్యలో రింగు (రౌండబౌట్) లేదా డివైడర్ ఏర్పాటు చేయడం అత్యవసరమని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం స్పష్టమైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పాదచారులు కూడా రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు పడుతున్నారునీ, కాబట్టి తక్షణమే స్పందించి, రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేసి, అవసరమైతే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని , దీని ద్వారా ప్రమాదాలను నివారించి, ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని వారు విన్నవించుకున్నారు.

### సైడ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సహకరించండి

బోనకల్‌లో మౌలిక వసతుల అభివృద్ధిపై ముఖ్యంగా సినిమా హాలు రోడ్డు నుంచి అల్లపాడు రోడ్డు వరకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ మరియు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మార్గంలో డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో వర్షాకాలంలో నీరు రోడ్లపై నిల్వ ఉండి, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందనీ, దీంతో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, అదేవిధంగా రాత్రి వేళల్లో సరైన లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాల ప్రమాదం పెరుగుతోంది. కాబట్టి ఈ ప్రధాన రహదారిపై ఇరువైపులా సమర్థవంతమైన సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, సెంటర్‌లో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ పనులను త్వరితగతిన చేపట్టాలని వారు కోరారు.

### 24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిగా విస్తరించండి

బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై సర్పంచ్ బానోతు జ్యోతి కొండ కీలక విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 24 గంటల సేవలతో కూడిన ఆసుపత్రిగా మార్పు చేసి, 30 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని వారు కోరారు. ప్రస్తుతం ఆసుపత్రిలో తగిన సౌకర్యాలు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంగా ఉన్న బోనకల్‌లో వైద్య సేవలను మరింత బలోపేతం



చేయడం అత్యవసరమని అన్నారు.

### గ్రామంలోనీ మట్టి రోడ్లకు సిసి రోడ్లు మంజూరు చేయండి

గ్రామంలో ఇప్పటికీ మిగిలి ఉన్న మట్టి రోడ్లను సీసీ (కాంక్రీట్) రోడ్లుగా మంజూరు చేయాలని వారు కోరారు. ప్రస్తుతం మట్టి రోడ్లు వర్షాకాలంలో బురదగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, పాదచారులు, విద్యార్థులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అందువల్ల గ్రామంలోని అన్ని మట్టి రోడ్లను దశలవారీగా సీసీ రోడ్లుగా మార్చి, సౌకర్యవంతమైన రవాణా వసతులు కల్పించాలని భట్టి విక్రమార్కను కోరారు. ఈ చర్యలతో గ్రామ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని వారు అభిప్రాయపడ్డరు.

### బోనకల్ చెరువుకు కట్టకు రక్షణ గోడ ఏర్పాటు చేయండి

గ్రామంలోని చెరువు వద్ద రక్షణ గోడ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్కను కోరారు. చెరువు చుట్టూ సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో చిన్నపిల్లలు, పశువులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి మట్టం పెరిగే సమయంలో ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందనీ వారు తెలిపారు.

### రైల్వే బ్రిడ్జి కింద ప్రమాదాలు జరగకుండా మెట్లను ఏర్పాటు చేయండి

రైల్వే అండర్‌పాస్ వద్ద జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బానోతు జ్యోతి కొండ విజ్ఞప్తి చేశారు. రైల్వే బ్రిడ్జి కి సరైన మెట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ, తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధిత అధికారులతో మాట్లాడి అండర్‌పాస్ వద్ద వెంటనే మెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ చర్యలు అత్యవసరమని వారు తెలిపారు.

### ఆర్ఓబి బ్రిడ్జిపై లైటింగ్ ను ఏర్పాటు చేయాలి

బోనకల్ ప్రాంతంలోని ఆర్ఓబి బ్రిడ్జిపై సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారను, చీకటి కారణంగా ప్రమాదాలు ఎక్కువగా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ, ప్రత్యేకంగా రాత్రి సమయంలో బ్రిడ్జిపై దృశ్యమానం తగ్గిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయి కాబట్టి ఆర్ఓబి బ్రిడ్జిపై తక్షణమే స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేసి, అవసరమైతే హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని,ఈ చర్యలతో ప్రమాదాలను తగ్గించి, ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించవచ్చని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ బోనకల్ గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసి బోనకల్ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం సర్పంచి జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ భట్టి విక్రమార్కకు శాలువా కప్పి సత్కరించారు.


## శ్రీ పరాభవ నామ సంవత్సరానికి 384 రోజులు




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: శ్రీ పరాభవ నామ సంవత్సరానికి 384 రోజులని, 2026 మార్చి 19 వ తేదీన ప్రారంభమైన తెలుగు సంవత్సరం 2027 ఏప్రిల్ 6 వ తేదీ తో ముగుస్తుందని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. ఈ తెలుగు సంవత్సరానికి సంబంధించిన విశేషాలు ఆయన "నేటి శుభోదయ" పత్రికాప్రతినిధి కి తెలియజేసారు. సాధారణంగా ఆంగ్ల సంవత్సరానికి 365 రోజులు ఉంటాయి. ప్రతీ నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే లీపు సంవత్సరానికి 366 రోజులు ఉంటాయి. సాధారణ సంవత్సరం లో ఫిబ్రవరి కి 28 రోజులు, లీపు సంవత్సరం లో ఫిబ్రవరి కి 29 రోజులు ఉంటాయి. తెలుగు సంవత్సరం లో చైత్ర మాసం నుండి ఫాల్గుణ మాసం వరకు 12 నెలలకు ఒక మాసానికి 30 రోజుల చొప్పున 360 రోజులుంటాయి. కానీ శ్రీ పరాభవ నామ సంవత్సరానికి సాధారణ రోజుల కంటే 24 రోజులు అధికం గా వున్నాయి. ఎందువలనంటే శ్రీ పరాభవ నామ సంవత్సరం లో జ్యేష్ఠ మాసం అధికంగా రావటం వల్ల ఈ సంవత్సరం లో 384 రోజులున్నాయి. ఏ మాసం లో నైనా శుక్ల పక్షం, బహుళ పక్షం అను రెండు పక్షాలుంటాయి. ఒక పక్షానికి 15 రోజుల చొప్పున రెండు పక్షాలకు కలిపి నెలలో 30 రోజులుంటాయి. ఈ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం మే 17 నుండి జూన్ 15 వరకు నిజ జ్యేష్ఠ మాసం జూన్ 16 నుండి జులై 14 వరకు ఉంటుంది. వివాహాది శుభకార్యాలను నిజ జ్యేష్ఠ మాసం లో చేస్తారని, అధిక జ్యేష్ఠ మాసం లో చేయరని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు సూర్యనారాయణ స్పష్టంచేశారు.

## నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఫౌండేషన్ డే

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్**



ఏప్రిల్ 09 నేటి శుభోదయ :గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ ఫౌండేషన్ డే సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ....1971 ముందు కేరళ స్టూడెంట్స్ యూనియన్,పశ్చిమ్ బెంగాల్ స్టేట్ ఛాత్ర పరిషత్ లను విలీనం చేసి ఒక జాతీయ విద్యార్థి సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత,1971 ఏప్రిల్ 9వ తేదీన ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘాలుగా విలీనం చేసి నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియాగా ఆవిర్భవించడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎన్ ఎస్ యు ఐ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ తన రాజకీయ అనుభవాన్ని ఎన్ ఎస్ యు ఐ విభాగంలో మొదలుపెట్టి ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎదగడం జరిగిందని,అదేవిధంగా జిల్లాలో ధర్మపురి శ్రీనివాస్ కూడా ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు వరకు తన ప్రస్థానం కొనసాగించడం జరిగిందని ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ వివరించారు. ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ రెండు కాంగ్రెస్ పార్టీకి అనుబంధ విభాగాలు అని వీటికి ప్రత్యేక ఎజెండాకు ఏమీ ఉండదని వ్యక్తిగత ఎజెండా కూడా ఉండదని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆదేశాలను నియమాలను రెండు పాటించాల్సి ఉంటుంది అని,భవిష్యత్తులో ఎవరైనా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని వ్యక్తిగత ఏజెండాలు పెట్టుకొని పని చేయకూడదని పార్టీ ఇచ్చే ఆదేశాలను నియమాలను పాటిస్తూ పార్టీ అభివృద్ధికి దోహద పడాలని బొబ్బిలి రామకృష్ణ అన్నారు.



త్వరలోనే జిల్లా ఎన్ ఎస్ యు ఐ కమిటీని ఎన్నికల ద్వారా గాని,ఇంటర్వ్యూ ద్వారా గానీ రాష్ట్రవ్యాప్తంగా అధిష్టానం ఆదేశాలతో నియమించడం జరుగుతుందని,అలా వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీ చెప్పే నియమాలకు,క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని ఎవరైనా పార్టీ నియమాలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని రామకృష్ణ అన్నారు. అలాగే మాజీ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు శరత్,జీవి. రామకృష్ణ,రాంభూపాల్,గన్ రాజ్,విపుల్ గౌడ్ లు మాట్లాడుతూ....ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,ఏఐసిసి కోఆర్డినేటర్ గన్ రాజ్,డిసిసి ఉపాధ్యక్షులు శరత్ కుమార్,సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జండా గుడి చైర్మన్ ప్రమోద్,నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి కోశాధికారి శివకుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు దత్తు,కృపా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు అభినందనల వెల్లువ

**- వరుస సన్మానాలతో ఘన సత్కారం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు, రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి అన్ని వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సేవలకు గుర్తింపుగా వివిధ సంఘాలు, ప్రముఖులు వరుసగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా సత్కరిస్తున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్, ఎస్సీ స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు రుక్మారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్.ఎస్. జైపాల్ మాట్లాడుతూ "విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ, హాస్టల్ ఫోరం ఉద్యోగ సంఘాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న రుక్మారావు అందరికీ ఆదర్శం. దళిత రత్న అవార్డు ఆయన నిరంతర సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు" అని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు) రుక్మారావును మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకుంటూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రెజరర్ తిరుపతిరావు మాట్లాడుతూ, సమాజ సేవ పట్ల అంకితభావం, విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి, మరియు ఉద్యోగ సంఘ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రుక్మారావు సేవలు ఎంతో ప్రశంసనీయం. ఈ అవార్డు వారి కృషికి వచ్చిన న్యాయమైన గుర్తింపు మాత్రమే కాకుండా, మాకు అందరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇక గురువారం మాజీ సైనిక ఉద్యోగులు కూడా రుక్మారావును ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులోని ఇంటర్నేషనల్ స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఎం.అరుణ్, ఇండియన్ వెటర్న్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.అరుణ్ మాట్లాడుతూ "గత 15 సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రుక్మారావు ఉద్యోగులందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎన్నికైన జెడ్.ఎస్. జైపాల్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, సిహెచ్.నాగమణి, బాలాజీ, వసంత, మాధురి, పులాన్ దేవి, హనుమంతరావు, బాలు, నరసింహారావు తదితరులతో పాటు డిగ్రీ లెక్చరర్ వడిగా రాజ్ కుమార్, జానపద కళాకారుడు మోదుగు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత లో రాజీ పడవద్దు

**: డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క**



ముదిగొండ, నేటి శుభోదయ ::: ఆసుపత్రి నిర్మాణం నాణ్యత లో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ముదిగొండ ప్రాథమిక హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేసి నిర్మాణం కోసం రూ. 22 కోట్ల రూపాయలు మంజూరు చేసి డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క ఇటీవల శంకుస్థాపన చేసిన విషయం విధితమే. గురువారం ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను భట్టి విక్రమార్క పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం మొత్తం ఆయన కలియతిరిగారు. పనులు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. వారం వారం పనుల పురోగతి



ప్రణాళికలు వేసుకుని త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని భట్టీ విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్, మల్లెల అజయ్, ఉసికల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన ర్యాలీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల ఆరోగ్య మిషన్ ఆరోగ్య వారోత్సవంలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో ఎయిడ్స్ అవేర్నెస్ వాకతాన్(రెడ్ వాక్)ను అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ వాకతాన్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి గాంధీ చౌక్ మీదుగా తిరిగి జనరల్ హాస్పిటల్ కి రావడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పైన అవగాహన ఉన్నప్పుడే దాని బారిన పడకుండా ఉండగలరని,ఐనా ప్రతి ఒక్కరూ దీని గురించి తెలుసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.

అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి రాజశ్రీ జిజిహెచ్ లో గల సంపూర్ణ సురక్ష కేంద్రం వద్ద రోగ నిర్ధారణ పరీక్షల క్లినిక్,ట్రాన్స్ జెండర్స్ కోసం రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రం ను మైత్రి క్లినిక్ వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ,మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జలగం తిరుపతి రావు,నోడల్ ఆఫీసర్ ఏ ఆర్ టి సెంటర్,జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ అశ్విని,ఎన్.వి.హెచ్.సి.పి వెంకటేష్,డి ఈ శ్రావ్య,టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవంతి,ఏఆర్టి సెంటర్ మెడికల్ ఆఫీసర్స్,డిహెచ్ఈ ఘనపురం వెంకటేశ్వర్లు,డీపీఎం సుధాకర్,స్నేహ సొసైటీ సిద్దయ్య,పీఎమ్ఓ లు రూప,మోయిజ్,నవీన్,రవి గౌడ్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది,జిల్లా వైద్య శాఖ కార్యాలయం సిబ్బంది,ఆఫీసర్ క్లబ్ సభ్యులు,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిబ్బంది,టిబి కంట్రోల్ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందనీ తెలియజేశారు.

## విదేశీ ఉపాధి అవకాశాల కోసం మైనారిటీ యువత దరఖాస్తు చేసుకోవాలి

**: జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) విదేశాలలో ఉపాధి అవకాశాల కోసం మైనారిటీ నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియాలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానెల్ బీటర్, కార్ మెకానిక్, ఒమన్ దేశంలో డైరెక్టర్ స్టడీస్ డెలివరీ, చీఫ్ ప్రాజెక్ట్స్, టెక్నికల్ ఆఫీసర్, క్లాత్ క్లీనర్ (లాండ్రీ స్టాఫ్), అగ్రికల్చర్ ఇంజినీర్, కోకోనట్ హార్వెస్టర్, కాంక్రీట్ 3డి ప్రింటర్ ఆపరేటర్, అగ్రికల్చర్ వర్కర్ ల ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు.జర్మనీ లో రిజిస్టర్డ్ జనరల్ నర్స్, ట్రాన్స్మిషన్ లైన్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకు, ఖతర్ దోహా లో రిజిస్టర్డ్ నర్స్ (మేల్, ఫీమేల్) ఉద్యోగాలకు, గ్రీస్ దేశంలో హౌసింగ్ కీపింగ్, వెయిటర్, బార్టెండర్స్, కుక్, హోటల్ రిసెప్షనిస్ట్ (ఫీమేల్), స్పా థెరపిస్ట్ (ఫీమేల్), ఎలక్ట్రీషియన్ అండ్ మెయింటెనెన్స్, ప్లంబర్, లైఫ్ గార్డ్స్ (స్విమ్మింగ్ పూల్), గార్డెనర్ అండ్ క్లీనర్, బెల్ బాయ్స్, ఫిషర్ మాన్ ఉద్యోగాలు ఉన్నట్లు తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు విద్యార్హత, ధృవీకరణ పత్రాలతో తమ దరఖాస్తులను కలెక్టరేట్ రెండవ అంతస్తు ఎస్ -29 నందు ఏప్రిల్ 20 లోగా సమర్పించాలని, ఇతర వివరాలకు 9704003002 నందు సంప్రదించాలని, జిల్లాలోని మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యుద్ధం వినాశకారి శాంతి సౌభ్రాతుత్వవం





ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యుద్ధం శాంతి కవిసమ్మేళనం యడవల్లి శైలజ, మధు శ్రీ, పంజాల ఐలయ్య, కొత్తపల్లి కృష్ణ రావు ల అధ్యక్షతన నిర్వహించగా అతిథిగా లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం ఒక కల్లోలత దిశగా ఉందని అగ్రరాజ్యం గా చేలామణి అయ్యే అమెరికా సామ్రాజ్య కాంక్ష తో సంపాదలున్న దేశాలపై పెత్తనం కోసం నియమాలు నిబంధనలు తుంగలో తొక్కి నిర్దయగా అప్రకటిత యుద్ధం ప్రకటించి వినాశనానికి హేతువగా నిలుస్తుందని ఒక దేశ సార్వాభౌమాత్వం పై కత్తులు దూయడం దేశాది పతులను చంపడం, ఎత్తుకెల్లడం ఎంతటి పైశాచికమో గమనించాలని కోరారు. యుద్ధం జరుగుతున్న చోట ఆశాంతి అలజడి, ఆకలి, ఆక్రందనలు ఆస్తులు నెలమట్టం కావడం చూస్తుంటే హృదయ విధారకంగా ఉంది. ఈ కష్టకాలం ఎవ్వరికీ రాకూడదు శాంతి విలసిల్లిన చోట అభివృద్ధి శరవేగంగా సాగుతుంది ఒకరి పై ఇంకొకరి పెత్తనం ఏమిటి ఐక్యరాజ్య సమితి వంటి వారు కల్పించుకొని యుద్ధాలను నివారించాలి. అమెరికా పెత్తందారి విధానం అరికట్టాలి అని పిలుపునిచ్చారు. ఈ కవిసమ్మేళనం లో ఆంజనేయులు, వీరబాబు, సీతాల నాయక్, మందుల వీరభద్రం, తిరునగరి శ్రీనివాస్, గోవిందు, వీరావేంకట రెడ్డి, లక్ష్మి నరసింహ చారి, వై రాజేందర్, రౌతు రవి, సంగమేశ్వర్ రావు, సంగయ్య, నల్ల కృష్ణ, రెంటల చిన్న హుస్సేన్, బోడ నాగేశ్వర్ రావు, శోభనాద్రి, సలాం, మలిశెట్టి కృష్ణ మూర్తి,అమర్ నాద్, ప్రసాద్ తదితరులు తమ కవితలు పాటల ద్వారా యుద్ధ భీభత్సము ను నిరసిస్తూ శాంతిని స్వాగతిశీచారు. కొత్తపల్లి కృష్ణారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు.

## విద్యార్థులు సామాజిక అభ్యున్నతికి కృషి చేయాలి




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు సామాజిక అభ్యున్నతి కి తమ వంతు గా క్రృషిచేయాలని ప్రజ్వల యాంటీ ట్రాఫికింగ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ప్రతినిధి సురేష్ బాబు అన్నారు. ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో గురువారం ఉమెన్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల అక్రమ రవాణా నివారణ చర్యలు అనే అంశంపై విద్యార్థులకు ఉన్నత విద్యా శాఖ ఆదేశాలతో ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. భారత్ లాంటి దేశాల్లో పేదకుటుంబాల బాలికలను ఎక్కువగా మోసం చేస్తున్నారని విద్యార్థులు సామాజిక బాధ్యతతో నివారణ చర్యల్లో ముందుండాలని సూచించారు





.అదేవిధంగా ఎయిడ్స్ నివారణా అవగాహన ప్రచార దినోత్సవం సందర్భంగా మంచుకొండ పీహెచ్.సి వైద్యులు డా.దిలీప్ ఎయిడ్స్ నివారణ , హెపటైటిస్ హెచ్.ఓ.వి వ్యాక్సిన్ల పై అవగాహన చైతన్యాన్ని కలిగించారు.వార్షిక విద్యా సంవత్సరం ముగింపు దశలో ఉన్న సందర్భంగా వివిధ విభాగాలు పలు విస్తృతోపన్యాసాలు, క్షేత్ర పర్యటనలు జరిపారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహమ్మద్ జాకిరుల్లా తెలిపారు. మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో దిక్రిస్పర్ టెక్నాలజీ పై మహబూబాబాద్ కళాశాల బాటని అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అనిల్ కుమార్ ప్రసంగించారు.కళాశాల బాటని,-బయోటెక్నాలజి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు బయో కంట్రోల్ ల్యాబోరేటరి,ఐ.టి హబ్ లను సందర్శించారని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి ,డా.శ్రీనివాస్,ఐ.క్యూ.ఏసి కోఆర్డినేటర్ డా.సునంద ,డా.గౌసియా,డా.అనితకుమారి,మాధవి, అనురాధ డా.సర్వేశ్వరరావు, రవికుమార్.గుప్త నరసింహారావు, వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలకు హెచ్ఐవి,హెపటైటిస్,క్షయ నిర్ధారణ పరీక్షలు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం సెంట్రల్ జైలులో దాదాపు 640 మంది ఖైదీలకు హెచ్ఐవి,హెపటైటిస్,క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం,అలాగే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్ల సహకారంతో కంటి పరీక్షలు,స్కిన్,డెంటల్,గైనిక్,గుండెకు సంబంధించిన పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి డాక్టర్ బి రాజశ్రీ,జిల్లా టిబి నియంత్రణ అధికారి,పోగ్రామ్ ఆఫీసర్ ఎయిడ్స్ అండ్ లెప్రసీ డాక్టర్ దేవి నాగేశ్వరి,ఎన్విహెచ్సిపి నోడల్ ఆఫీసర్ వెంకటేష్,మెడికల్ ఆఫీసర్ సామ్రాట్ యాదవ్,మెడికల్ ఆఫీసర్ అవంతి,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్,ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, జిల్లా టిబి నియంత్రణ సిబ్బంది,మొబైల్ ఐ సి టి సి సిబ్బంది,జిల్లా వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.**

## మత్స్యకారులను ఆర్థికంగా దెబ్బతీస్తున్న ఇరిగేషన్ అధికారులు



మంథని, ఏప్రిల్-09, నేటి శుభోదయ: మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని అన్నారం సరస్వతి పంప్ హౌస్ గ్రావిటీ కెనల్ మరమ్మతుల నిమిత్తం ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులు నీటిని వదలడంతో నీటిమట్టం తగ్గి దాదాపు క్వింటాల్ చేపలు చనిపోయాని ఇంకా పూర్తిగా నీరు తగ్గి మత్స్యకారులకు చేపలు పట్టే అవకాశం కల్పించకుంటే దాదాపు రెండు మూడు టన్నుల చాప చనిపోయే అవకాశం ఉందని మత్స్యకారులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన గుంజపడుగు పంప్ హౌస్ లో ఉపాధి దొరుకుతుందని మరియు మత్స్యకారులకు ఉపాధి లభిస్తుంది అనే కారణంతో మా భూములను త్యాగం చేశామని గతంలో మెగా కంపెనీ వారు చేపలు పట్టిస్తుంటే జిల్లా మత్స్యశాఖ అధికారితో చేపలు పట్టకుండా నోటీసులు ఇప్పించడం తోపాటు 2024 డిసెంబర్ 30న ఇరిగేషన్ ఈ ఈ మహాదేవపూర్ నుండి పర్మిషన్ తెచ్చుకున్నామని అప్పటి నుండి గుంజపడుగు పంపుహౌస్ ఇరిగేషన్ అధికారులు నిబంధనలు పెడుతూన్నా భరిస్తూ చేపలు పట్టుకున్నామని పంప్ హౌస్ రిపేర్ సమయంలో చేపలు పట్టుకోడానికి మీకే అవకాశం ఇస్తామని నమ్మించి చేపలు పట్టకుండా అడ్డుకొని తీరా పంపుహౌస్ లో నీటిని తీసే సమయంలో మాకు సగం చేపలు ఇస్తేనే చేపలు పట్టే అవకాశము ఇస్తాం అనే నిబంధనలు పెడితే ఆ నిబంధనకు ఒప్పుకొని చేపలు ఇచ్చిన వాటితో సంతృప్తి చెందకుండా చాపలు పట్టనివ్వమని ఈ చాపలు మాకు సంబంధించినవి అని మాట్లాడుతూ ఈ రోజు చేపలు చనిపోవడానికి కారణం ఇరిగేషన్ అధికారులు అయ్యారని దీని ద్వారా మా ఆర్థిక పరిస్థితులు దెబ్బతిన్నాయని గతంలో పర్మిషన్ తీసుకున్నప్పటికీ మాకు చేపలు పెట్టకూడదు అనే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే మమ్మల్ని అడ్డుకుంటూ చేపల మృతికి కారణమైన అన్నారం సరస్వతి పంపు హౌస్ ఇరిగేషన్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని మత్స్యకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, సాధుల సదానందం ,సాధుల ఓదెలు, ఉదరి శివ, నూనె చంద్రయ్య, సాదుల తిరుపతి, కందుల శంకర్, సాదుల శ్రీకాంత్, అనవేన సదానందం, దశరథం తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ఏప్రిల్ -09, నేటి శుభోదయ:రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి నాగ్ల మల్యాల స్వర్ణలత, తనపై అధికారుల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడినట్లు ఫిర్యాదులు అందాయని. ఈ ప్రవర్తన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యమని ప్రాథమిక విచారణలో తేలిందని, ఉన్నతాధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి సదరు అంగన్‌వాడీ టీచర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో తెలిపారు. ఈ సస్పెన్షన్ ఆదేశాలు సదరు టీచర్‌పై పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యి, తదుపరి చర్యలు తీసుకునేంత వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, క్రమశిక్షణ తప్పినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు వినతి:కె ఏసురత్నం



రాజేంద్రనగర్,ఏప్రిల్09(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఏసురత్నం,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యలు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకపోయి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావును బంజారాహిల్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యల పైన చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు మాట్లాడుతూ..మీ మున్సిపల్ కార్మికుల సమస్యలను నేను ఈనెల 20వ తేదీ తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని మీ యూనియన్ నాయకులను కూడా తీసుకుపోయి ముఖ్యమంత్రితో చర్చించడానికి సానుకూలంగా ఉన్నానని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావును వనంపల్లి జైపాల్ రెడ్డి శాలువాగప్పి సన్మానించారు.

## ఎన్ఎస్ యుఐ ఆవిర్భాగ దినోత్సవ శుభాకాంక్షలు షేక్ హాజీ బాబా

**మహేశ్వరం మండల్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా మాట్లాడుతూ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఇది భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన విద్యార్థి విభాగం. ఈ విభాగం దివంగత ప్రధానమంత్రి కీర్తిశేషులు ఇందిరా గాంధీ 1971 ఏప్రిల్ 9న కేరళ స్టూడెంట్స్ యూనియన్ & పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఛత్ర పరిషత్‌లను విలీనం చేసి ఎన్ఎస్‌యూఐ సంస్థను ఏర్పాటు చేశారు.

విద్యార్థుల హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచిన ఎన్ ఎస్ యుఐ కి వందనాలు...నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( ఎన్ ఎస్ యు ఐ ) 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, విద్యార్థులకు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## మస్కతి బాదం మిల్క్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు మహేశ్వరంలో వినియోగదారుడికి షాక్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం పట్టణంలో మస్కతి కంపెనీకి చెందిన బాదాం మిల్క్ బాటిల్‌లో ప్లాస్టిక్ ముక్క బయటపడటం స్థానికంగా కలకలం రేపింది. శివ మొబైల్ షాప్ ఓనర్ ఆకుల శివకుమార్ అనారోగ్యంగా ఉండటంతో తన షాపు పక్కన ఉన్న ఒక స్వీట్ హౌస్ నుండి మస్కతి బాదం మిల్క్ తెప్పించి తాగాడు. అయితే బాటిల్‌లో సుమారు డెబ్బై శాతం తాగిన తర్వాత దాని లోపల ఉన్న గట్టి ప్లాస్టిక్ ముక్క బయటకు రావడంతో షాక్‌కు గురయ్యాడు.అభ్యంతరం వ్యక్తం చేసిన వినియోగదారుడు మొత్తం బాటిల్‌ను పరిశీలించగా ఒక స్పష్టమైన ప్లాస్టిక్ చెత్త ముక్క కనిపించింది. వెంటనే స్వీట్ హౌస్ నుండి మస్కతి





సేల్స్‌మ్యాన్ ఫోన్ నంబర్ తీసుకుని సమస్యను వివరించగా, సేల్స్‌మ్యాన్ ఇది ప్యాకింగ్ లోపం కావచ్చని, క్షమించాల్సిందిగా కోరుతూ ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని చెప్పినట్లు సమాచారం.కానీ ఈ సంఘటన చిన్నపిల్లలు లేదా వృద్ధులు తాగినపుడు గొంతులో ఇరుక్కునే ప్రమాదం ఉండి ప్రాణాపాయానికి దారి తీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాణ్యత లోపాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్ పనులు వేగవంతం చేయాలి అధికారులకు ఆదేశాలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09,( నేటి శుభోదయ),కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కొత్తగూడెంలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాంగణంలో జరుగుతున్న లెవెలింగ్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ద్వారా భవనాల రూపకల్పన, విభాగాల వారీగా ఏర్పాటు చేయనున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందించనున్న తరగతి గదులు, లైబ్రరీలు, బ్లాక్ రహదారులు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు తెలుసుకున్నారు...నిర్మాణ పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్ర సామగ్రి ఏర్పాటు చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చర్యలు గౌతమ్‌కు గిరిజనుల వార్నింగ్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దమ్మ తండా వాసి,మండల బీజేపీ ఉపాధ్యక్షుడు నేనావాత్ రూప్సింగ్ పై గ్రీన్ హోమ్ సంస్థ ప్రతినిధి అని చెప్పుకుంటున్న గౌతమ్ చేసిన ఆరోపణలను పెద్దమ్మ తండా గిరిజనులు తీవ్రంగా ఖండించారు.డబ్బు కోసం కక్కుర్తి పడుతున్నారంటూ గిరిజనులపై చేసిన వ్యాఖ్యలు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గౌతమ్‌కు సవాల్ మీ వద్ద నిజమైన ఆధారాలు ఉంటే, పెద్దమ్మ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కింది సర్వే నంబర్లకు సంబంధించి:170, 172, 173, 174, 191, 195, 196, 197, 198, 200, 134, 135 గ్రీన్ హోమ్ వెంచర్‌లోని 10% ల్యాండ్ ( జిపి లేఅవుట్) ఇప్పటివరకు గ్రామ పంచాయతీకి ఎంత మేరకు రిజిస్ట్రేషన్ జరిగిందో పూర్తి వివరాలతో నిరూపించాలి.24 గంటల గడువు,గౌతమ్ 24 గంటల్లో గ్రామ పంచాయతీకి హాజరై ఆధారాలతో వివరణ ఇవ్వాలని గిరిజనులు డిమాండ్ చేశారు.లేకపోతే చర్యలు వివరణ ఇవ్వకపోతే:స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయబడుతుంది గిరిజనుల అవమానంపై సెంట్రల్ ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయబడుతుంది.గిరిజనుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు.


## ఆయుష్ ఆధ్వర్యంలో యోగా, మెగా వైద్య శిబిరాలు




పెద్దపల్లి, ఏప్రిల్-09, నేటి శుభోదయ:ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 శుక్రవారం యోగా శిబిరం మరియు ఆయుష్ మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయుష్ శాఖ జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ అరుణ పేర్కొన్నారు. హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమాన్ జన్మ దినమును పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిబిరాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 6:30 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ యోగా శిబిరానికి జిల్లా అధికారులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. యోగా శిబిరం అనంతరం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్చార్జ్ వైద్యులు డాక్టర్ అరుణ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులు,కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కీళ్ల వాతం, దగ్గు, దమ్ము, ఆస్తమా వంటి అన్ని రకాల జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు.శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎల్పిజి గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ నాచురల్ గ్యాస్ ను వ్యవస్థీకరించడానికి అన్ని శాఖలు సహకరించాలి

**:అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి.**



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 9 నేటి శుభోదయ):ఎల్పిజి గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ నాచురల్ గ్యాస్ ను వ్యవస్థీకరించడానికి అన్ని శాఖలు సహకరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి అధ్యక్షతన పైప్ లైన్ నాచురల్ గ్యాస్ ను వ్యవస్థీకరించడం పై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో వంట గ్యాస్ వినియోగములో ఎల్పిజి గ్యాస్ కు ప్రత్యామ్నాయంగా వినియోగించే పైప్ లైన్ గ్యాస్ వినియోగానికి రోడ్,నేషనల్ హైవే ఇతర ప్రాంతాలలో నిర్మాణ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు.పైప్ లైన్ గ్యాస్ వినియోగానికి ప్రజలు ఆసక్తి చూపేలా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని,నిర్మాణపరంగా వచ్చే ఆటంకాలను పరిష్కరించే విధంగా అన్నీ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో పైప్ లైన్ గ్యాస్ వినియోగం త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్,సివిల్ సప్లయ్ అధికారి వనజాత,సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులు,మిషన్ భగీరథ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లో బి.ఎల్.ఓ లు గా రాజీనామా చేసిన 114 మంది ఆర్పీలు



మంథని /రామగుండం , ఏప్రిల్ -09,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం లో బూత్ లెవెల్ అధికారులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్పీలు 2016 నుంచి వారికి అనుకూలమైన ప్రాంతంలో పని చేస్తున్న వారిని రెవెన్యూ అధికారులు కొంతమంది ఆర్పీలను దగ్గరి ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు పంపడం వల్ల ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్పీ లు ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇప్పించేందుకు తమ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ఇది కాకుండా అదనంగా ఆర్పీ లు బి.ఎల్.ఓ విధులు కూడా ఎలాంటి బెనిఫిట్ లేకుండా అదనంగా చేయడం జరుగుతుంది. ఆర్పీ లు స్వంతం గా డబ్బులు పెట్టుకుని రవాణా భారాన్ని మోయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఆర్పీలకు గౌరవ వేతనం కూడా 6 వేలు మాత్రమే ఇస్తారు, అదనంగా బి.ఎల్.ఓ లు గా పని చేస్తున్న ఆర్పీ లకు ప్రభుత్వం ఎలాంటి రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. దూర ప్రాంతాల కు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలు వెళ్ళెందుకు సుముఖంగా లేరు, కొంత మంది అధికారులు ఆర్పీ లను దూర ప్రాంతాలకు వెళ్ళాలని ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నందున 114 మంది ఆర్పీ లు బి.ఎల్.ఓ లు గా విధులు నిర్వహించలేమని పేర్కొంటూ రాజీనామా చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ స్పందించి దూర ప్రాంతాలకు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలను పంపకుండా దగ్గర ఉన్న ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్పీ లు కోరుతున్నారు.

## హెచ్ఎంఐఎస్ పై వైద్య సిబ్బందికి శిక్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు హెచ్ఎంఐఎస్ పై శిక్షణను డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఏఎన్ఎంలు రోజు వారి వీధుల్లో అందించే వైద్య ఆరోగ్య సేవలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు,హాస్పిటల్లో జరిగిన ప్రసవాలు,వ్యాధి నిరోధక టీకాలు,మాతా శిశు మరణాలు,జీవనశైలి వ్యాధులపై చేస్తున్నటువంటి నిర్ధారణ పరీక్షలు మొదలగు వైద్య సేవలు అన్నింటిని హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం నందు వైద్య సేవలు అందించిన వెంటనే ఎంటర్ చేయాలన్నారు.అందరూ ప్రతిరోజు సమయపాలన



పాటించాలని,కేంద్రాల వారిగా కేటాయించిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలన్నారు.ఈ శిక్షణను డిడిఎం నారాయణ,హెచ్ ఈ ఓ శ్రీనివాస్ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ శిక్షణకు ఆర్మూర్ డివిజన్ కు చెందిన పి.హెచ్.సిల ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది.

## చిన్నారులను దీవించిన వైరా ఎమ్మెల్యే



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూరు మండల కేంద్రంలోని సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించిన పుచ్చకాయల పరమేశ్వరరావు, లక్ష్మీ తిరుపతమ్మ దంపతుల కుమార్తెలు సాయి గ్రీష్మ, హర్షినిల ఓణీల ఫంక్షన్కు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అతిథిగా హాజరై చిన్నారులను దీవించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు ఏన్కూరు ఎస్సై నారబోయిన సంధ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, మాజీ రైతుబంధు కన్వీనర్ మేడ ధర్మారావు, పలువురు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీసీపీ రాజేష్ సందర్శన కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని సూచన



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)బి.రాజేష్ ఈరోజు పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు మరియు పోలీస్ స్టేషన్ పనితీరును సమగ్రంగా సమీక్షించారు.స్టేషన్లో నమోదైన ఆస్తి నేరాలు,తీవ్రమైన నేరాలు (ఘోర నేరాలు) మరియు పెండింగ్లో ఉన్న కేసుల రికార్డులను పరిశీలించి,దర్యాప్తు పురోగతిపై అధికారులతో చర్చించారు.ముఖ్యమైన కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని,సాక్ష్యాధారాల సేకరణలో నాణ్యతను మెరుగుపరచాలని దర్యాప్తు అధికారులకు ఆదేశించారు.రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్లు మరియు పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విజిబుల్ పోలీసింగ్పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెట్రోలింగ్ వాహనాల పనితీరు,డయల్-100 కాల్స్కు వేగవంతమైన స్పందన,నైట్ పెట్రోలింగ్ మరియు బీట్ పోలీసింగ్ను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.సున్నిత ప్రాంతాల్లో పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్కు ప్రాధాన్యతనిస్తూ,ప్రజల ఫిర్యాదుల పట్ల సానుకూలంగా స్పందించాలని,బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు.విధుల నిర్వహణలో క్రమశిక్షణ,జవాబుదారీతనం పాటించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పహాడీషరీఫ్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీ నారాయణ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్లు దయాకర్ రెడ్డి,లక్ష్మయ్య, ఫైసల్ అహ్మద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ పద్మావతికి ఉత్తమ హోమియో వైద్యాధికారి అవార్డు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న, జిల్లా ఆయుష్ ఇన్చార్జ్ అధికారి డాక్టర్ పద్మావతికి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ హోమియో మెడికల్ ఆఫీసర్ అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డును ఏప్రిల్ 7, 2026న హైదరాబాద్లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి అందజేశారు.హోమియో వైద్య రంగంలో ఆమె అందించిన సేవలు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో చూపిన కృషి, ఆయుష్ సేవల అభివృద్ధికి చేసిన సహకారం గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అధికారులు డాక్టర్ పద్మావతి అంకితభావం, కృషిని ప్రశంసించారు. ఆమెకు ఈ అవార్డు దక్కటంతో సహచరులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మం 16వ డివిజన్లో నీటి శుద్ధి కర్మాగారం వివాదం

**- చిన్న, సన్న కారు రైతుల ఆవేదన అధికారుల పక్షపాతం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 16 వ డివిజన్లో ఏర్పాటు చేయనున్న నీటి శుద్ధి కర్మాగారం నిర్మాణం చుట్టూ తీవ్ర వివాదం నెలకొంది. భూ సేకరణ ప్రక్రియలో తీవ్ర పక్షపాతం చోటుచేసుకుంటోందని చిన్న, సన్న కారు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ప్రజల అవసరాల పేరుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు, నిజానికి పేద రైతుల జీవితాలను బలి పీఠం మీద పెడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బడా బాబుల భూములను వదిలిపెట్టి, కావాలనే చిన్న రైతుల భూములనే లక్ష్యంగా చేసుకుంటున్నారని వారు అంటున్నారు.

**- పేదల భూములే ఎందుకు**

స్థానిక రైతుల వాదన ప్రకారం, ప్రభావవంతమైన వ్యక్తుల భూములు ఈ ప్రాజెక్టు నుంచి తప్పించబడ్డాయి. అదే సమయంలో, పేదల భూములను మాత్రమే సేకరించడం వెనుక అధికారుల పక్షపాతం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శిస్తున్నారు.

**- బంధుప్రీతి ఆరోపణలు**

ఈ ప్రాజెక్టు అమలులో స్థానిక అధికార పక్ష నాయకులు, ఇరిగేషన్ అధికారులు బంధుప్రీతికి పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తమకు అనుకూలంగా భూములను మినహాయిస్తూ, బలహీన వర్గాలపై ఒత్తిడి తెస్తున్నారని చెబుతున్నారు.

**- మా పిల్లల భవిష్యత్తు ఏంటి**

పేద రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ భూములు మా పిల్లల పెళ్లిళ్లకు కట్నంగా ఇచ్చాం. ఇప్పుడు అవి తీసుకుంటే మా కుటుంబాలు రోడ్డున పడతాయి తమ బిడ్డల సంసారాలు ఆగం అవుతాయని కన్నీరు పెట్టుకుంటున్నారు. భూములు కోల్పోతే జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని, సంసారాలు ఆగమాగం అవుతాయని వారు చెబుతున్నారు.

**- ప్రత్యామ్నాయ సూచనను పట్టించుకోని అధికారులు**

రైతులు సూచిస్తున్న మరో ముఖ్య అంశం ఏమిటంటే ఇదే ప్రాంతంలో కొంతమంది ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమి ఉందని, అక్కడే కర్మాగారం నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే ఈ సూచనను అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

**- ఆందోళన తీవ్రతరం, ఆత్మహత్యల హెచ్చరిక**

ఈ వ్యవహారంపై రైతుల ఆందోళన రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది. ముఖ్యంగా మహిళా రైతులు, ఇక్కడ నీటి శుద్ధి కర్మాగారం నిర్మాణం ఆపకపోతే ఆత్మహత్యలకు కూడా సిద్ధం అంటూ ఆవేదన వ్యక్తం చేయడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.

ప్రభుత్వంపై పలు ప్రశ్నలు కలుగుతున్నాయి. భూ సేకరణలో పారదర్శకత ఎందుకు లేదు బడా బాబుల భూములను ఎందుకు మినహాయిస్తున్నారు పేదలపై ఒత్తిడి ఎందుకు ప్రత్యామ్నాయంగా ఉన్న ప్రభుత్వ భూమిని ఎందుకు ఉపయోగించరు ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలనే నాశనం చేసేలా మారితే అది అభివృద్ధి కాదని సామాజిక వర్గాలు అంటున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి, భూ సేకరణలో న్యాయం చేయాలని, పేద రైతుల ఆవేదనను గౌరవించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ వివాదం మరింత పెద్ద ఉద్యమంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. గురువారం పేదల భూములను సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే గోవిందరావు, దొండపాటి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, వరదా నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు బొమ్మిశెట్టి రమేష్, ఆ ప్రాంత రైతులు, గృహ యజమానులు ఉన్నారు.

## నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సి ఎస్**




పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్- 09, నేటి శుభోదయ:నెల 13వ నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.....రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఈ నెల 13నుంచి గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ..... అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ , డిసిపి రాంరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ ,మున్సిపల్ మిషనర్లు వెంకటేష్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలో భాగంగా పహాడీషరీఫ్ పాత పోలీస్ స్టేషన్ పరిశీలన



(నేటిశుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:)పహాడీషరీఫ్:శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) తన వార్షిక తనిఖీలలో భాగంగా పహాడీషరీఫ్ పాత పోలీస్ స్టేషన్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంగణం మరియు పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. పాత పోలీస్ స్టేషన్ భవనం చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఆ ప్రదేశాన్ని పరిరక్షించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు. భవనం భద్రత,పరిశుభ్రత మరియు సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే,భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సిడిపిఓ శాంతిశ్రీ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు పోషణపై అవగాహన కార్యక్రమం

**పోషణ పక్వాడ ప్రారంభం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో ,పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం పరిధిలోని తుక్కుగూడ సెక్టార్ మంకల్ గ్రామంలో సిడిపిఓ శాంతిశ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రెండవ నెల బాలింతల గృహ సందర్శన చేపట్టి,మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే మురుపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఇతర ద్రవాలు ఇవ్వకూడదని సూచించారు.తల్లిపాలలో శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి పెంపుకు కావలసిన అన్ని గుణాలు ఉన్నాయని తెలిపారు.ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ప్రారంభించాలనే విషయాన్ని వివరించారు.గర్భిణీలు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని,కుటుంబ సభ్యుల సహకారం అవసరమని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకుని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు.గర్భధారణ సమయంలో ప్రతినెల బరువు పెరుగుదల,ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, శిశువుకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు.9వ నెలలో విటమిన్-ఏ ఇవ్వడం, ఆపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అలివేలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరి, నిర్మలతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామపంచాయతీలో వైద్య శిబిరము

**మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి మల్లాపూర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 09: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గురువారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి హాజరై రిబ్బన్ కత్తిరించి హెల్త్ క్యాంపును ప్రారంభించారు.డాక్టర్ బృందం పాల్గొని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప,వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,వరుణ్ గౌడ్,సురేందర్ రెడ్డి,సంతోష మధుసూదన్ రావు,స్వాతి రాజేష్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


## ఈనెల 19న హిందూ సమ్మేళనాన్నికి అందరికీ ఆహ్వానం:హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షుడు,మాజీ శాసనమండలి చైర్మన్ కి స్వామి గౌడ్




రాజేంద్రనగర్,ఏప్రిల్09(నేటి శుభోదయ):కిస్మత్పూర్ లో ఈనెల 19వ తేదీన హిందూ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్టు హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షుడు,మాజీ శాసనమండలి చైర్మన్ కి స్వామి గౌడ్ వెల్లడించారు.గురువారం కిస్మత్పూర్ లోని హనుమాన్ దేవాలయంలో కమిటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి మాధవరెడ్డితో పాటు కమిటీ సభ్యులతో కలిసి ఆయన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కిస్మత్పూర్ వేదికగా హిందూ బంధువులందరికీ ఐక్యం చేసేందుకు ఈ హిందూ మహాసమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట కేదార్నాథ్ క్షేత్రాధిపతి శివ రుద్ర సాధువు,భాగ్యనగర్ విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సత్సంగ్ ప్రముక్ శాలివాహన పండరినాథ్,ఎంజిఐటి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ సుధారాణి లు హాజరవుతారన్నారు.కిస్మత్పూర్ లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సాయంత్రం ఐదు గంటల నుండి ఈ హిందూ మహాసమ్మేళన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.ముఖ్య అతిధుల ప్రసంగాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు.ఈ సమ్మేళన కార్యక్రమానికి కిస్మత్పూర్,దర్గా ఖలీజ్ ఖాన్,హిమాయత్ సాగర్ ప్రాంతాలకు చెందిన హిందూ బంధులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన హిందూ సోదర సోదరీమణులంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింగరావు,స్వామి,వితలయ్య,దశరథ్,జి వెంకటేష్,రామచంద్రారెడ్డి,దామోదర్ రెడ్డి,చంద్రశేఖర్,నీరుడు పవన్ సాయి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 09 :ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం లోని అప్పారెడ్డిగూడ గ్రామానికి చెందిన సబ్జా అనసూయ,దివిటీ అంజయ్య,నాగుల నరసింహ,బుగ్గోనిగూడ గ్రామానికి చెందిన రాగులపల్లి జగన్,ఈదులపల్లి గ్రామానికి చెందిన రాళ్ల బండి పద్మమ్మ,మామిడిపల్లి గ్రామానికి చెందిన కారె సింధు ప్రియా,పిట్టలగూడ గ్రామానికి చెందిన గంగిశెట్టి పురుషోత్తం లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి,ఈదులపల్లి సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్,మామిడి పల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,అప్పారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జెకే నరసింహ,బుగ్గన గూడ మాజీ సర్పంచ్ రాజు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మేకగూడ మాజీ ఉపసర్పంచ్ నర్సిములు,నాయకులు జయరాం గౌడ్,నర్సిమ గౌడ్ ,బండి మల్లయ్య,డివిటి నర్సింహా,సత్యనారాయణ,పురుషోత్తం రెడ్డి,శ్రవణ్ గౌడ్,వార్డు మెంబెర్స్ శ్రీపాల్ రెడ్డి, ప్రభు,మమతాకిరణ్ గౌడ్,ప్రభాకర్,అనిత అశోక్, మురళి,రాము,రవి,మల్లేష్ రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు..





## వేదాద్రి దేవాలయ అభివృద్ధికి 3 కోట్ల మంజూరు

**-వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి**

**-ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. మల్లు భట్టి విక్రమార్క,జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఎంపీ మల్లు రవి. చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన గ్రామస్తులు**





నేటిశుభోదయ: తలకొండ పల్లి (ఏప్రిల్ 9): రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెలసిన వేదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి.ఎంపీ మల్లు రవి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో మూడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యినట్లు.ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. కు. మరియు.ఎంపీ మల్లు రవి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి. చిత్ర పటాలకు పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ వేదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ



స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి తరువాత. అంత గొప్ప పుణ్యక్షేత్రంగా వేదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం అభివృద్ధి చెందుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యాటక శాఖ ద్వారా ఎంపీ మల్లు రవి.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.సహకారం తో నిధులు మంజూరు చేసిన.జూపల్లి కృష్ణారావు కు గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం చేయటం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ లకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గూడ శ్రీనివాస మూర్తి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంజయ్య గౌడ్. మాజీ ఎంపి టీసీ అంబాజీ.మాజీ ఉప సర్పంచ్ బోయ నర్సింహ. అజీజ్.నాయకులు అశోక్ బాబు వెంకట్ రెడ్డి.జగ్గయ్య. లింగం యాదవ్. బొడ్డు రవి గౌడ్.కల్వకోలు శ్రీనివాస్.విష్ణు.మల్లేష్.వద్దె రాజు.బాలస్వామి.సయ్యద్. తహరథిన్.రమేష్.తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని, ఏప్రిల్-09 నేటి శుభోదయ:కాంగ్రెస్ పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం సాయంత్రం కలిశారు. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం సాయంత్రం జగిత్యాలలో జీవన్‌రెడ్డితో బేటీ అయి చర్చలు జరుపనున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆయనను కలిసి పలు విషయాలను చర్చించారు. గతంలో జరిగిన అనుభవాలు, ప్రస్తుత పరిస్థితులపై ఇరువురు మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై ముందస్తుగా జీవన్‌రెడ్డికి ఆయన స్వాగతం పలికారు.

## నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో
## భారీ అండాశయ సిస్ట్ తొలగింపు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 09 నేటి శుభోదయ:నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 55 సంవత్సరాల రజియా బేగం కి విజయవంతంగా శాస్త్ర చికిత్స నిర్వహించారు.రజియా బేగం 15 సంవత్సరాల క్రితం గర్భాశయ శాస్త్ర చికిత్స చేయించుకున్నారు.ప్రస్తుతం ఎడమవైపు 25ఐ20 సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్న క్లిష్ట అండాశయ సిస్ట్ తో బాధపడుతున్నారు.గత ఆరు నెలలుగా కడుపు ఉబ్బరం,నొప్పి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ ఆసుపత్రికి వచ్చారు.రజియా బేగం రక్తహీనతతో పాటు గుండె సంబంధిత సమస్యలు ఉండి,హైపర్ టెన్షన్,మధుమేహం కూడా ఉన్నాయి.4.4.2026 తేదీన స్టేజింగ్ లాపారోటమి శాస్త్ర చికిత్స నిర్వహించగా పెద్ద పరిమాణంలో ఉన్న క్రిష్ట అండాశయ సిస్టు ను విజయవంతంగా తొలగించారు.శాస్త్ర చికిత్స అనంతర కాలంలో ఎటువంటి సమస్యలు లేకుండా కోలుకుంటున్నారు.ప్రస్తుతం రజియా బేగం ఆరోగ్యం స్థిరంగా ఉంది అని డాక్టర్లు తెలిపారు.ఈ శాస్త్ర చికిత్సను జనరల్ సర్జరీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కార్తీక్,ప్రసూతి,స్త్రీ రోగ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ అరుణ రేఖ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భానుప్రియ,అనస్తిషియ విభాగం ప్రొఫెసర్ హెచ్‌ఓడి డాక్టర్ రవి నాగప్రసాద్,సాభా,నర్సింగ్ ఆఫీసర్ ల సహాయంతో ఈ శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.ఈ శాస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులను సూపరిండెంట్ డాక్టర్ పి.శ్రీనివాస్ అభినందించారు.అలాగే వైద్యులు సూపరిండెంట్ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసి,వారి మార్గదర్శకత్వం,సూచనలతో ఈ చికిత్స చేపట్టినట్లు పేర్కొన్నారు.





## ఇంటి ఓనర్లు తస్మాత్ జాగ్రత్త

**- యాజమానులు కే చుక్కలు చూపిస్తున్న వైనం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: కొందరు అద్దెకు దిగి అడ్వాన్స్ మంచిగా ఇచ్చినట్టు నటించి చెప్పకుండా నెలల తరబడి అద్దే, కరెంటు బిల్లులు చెల్లించకుండా ఉడాయిస్తున్నారు. వారిని అడిగితే ఇదిగో ఇస్తామని, అదిగో ఇస్తామని కాలయాపన చేస్తున్నారు. కొందరైతే కులం పేరు చెప్పి బెదిరిస్తున్నారు. కులాన్ని ఆసరాగా చేసుకుంటున్నారు. మరికొందరు అధికారాన్ని పొలిటికల్ రౌడీయిజాన్ని ప్రదర్శిస్తున్నారు. కొందరు అద్దె కట్టరు, కరెంట్ బిల్లు కట్టరు ఖాళీ చేయకుండా తిష్ట వేసుకుని యజమానులను ఇబ్బంది పాలు చేస్తున్నారు. ఎవరితో చెప్పినా ఖాళీ చేయకుండా బెదిరిస్తున్నారు. ఒక్క ఇంటి విషయంలోనే కాదు షట్టర్లు భవనాలు ఖాళీ స్థానాలు అద్దెకు ఇస్తే ఖాళీ చేయకుండా ఉండటమే కాకుండా లక్షలు లక్షల పెండింగ్ డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేస్తూ తస్సారంగా ఉంటున్నారు. కొందరు ఖాళీ చేయమంటే యజమాని దగ్గర నుండే డబ్బులు తీసుకొని ఖాళీ చేస్తున్నారు. తప్పని పరిస్థితులలో ఎదురిచ్చి ఖాళీ చేస్తున్నారు. కొన్ని అపార్ట్మెంట్లో కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇటువంటి వారిపై అప్రమత్తంగా ఉండాలి. ఖాళీ చేయకుండా బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారం అధికారులపై కూడా ఉంది. ముఖ్యంగా ఈ సమస్యను మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్నాయి. అందుకే యజమానులు జాగ్రత్త వహించాలి. వారి గురించి వివరాలు సేకరించి ఆ ఎటువంటి వారు గుర్తించి వారు అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. కొందరు భార్య భర్తల పేరిట వచ్చి సహజీవనం చేస్తూ రెండు మూడు నెలలకే ఖాళీ చేస్తున్నారు. కొందరు రెండు సంసారాలను గుట్టి చప్పుడుగా కాకుండా అదే ఇంట్లో దిగి యజమానినే ఇబ్బంది పేడుతున్నారు. ఇటువంటి వారిపై జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో సొంత ఇంటి యజమానులు దారులకు తిప్పలు తప్పవని ఎటువంటి సంకేతాలు మనకు అందిస్తున్నాయి. గతంలో కూడా ఉన్న అవి వెలుగులోకి రాలేదు. ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. సొంత ఇంటి యజమాను దారులు ఆయా బజార్లలో కాలనీలలో అపార్ట్మెంట్లలో వద్దకు వచ్చి మోసం చేసి పోయే వారిని శిక్షించే విధంగా కాలనీవాసులు సంఘాలు ఏర్పాటు చేసుకొని ఈ ఒక్కరి కైనా సమస్య వస్తే సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉంది, అప్పుడే అద్దెకు వచ్చే వారి ఆగ డాలను నివారించగలుగుతారు. సంఘాలు యూనియన్లో దీని పరిష్కారంగా చెప్పవచ్చు.

## ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య లక్ష్యం

**- 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురు, బాలికలకు సైకిళ్ల పంపిణీ**

**- బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో 777 మంది విద్యార్థులకు లబ్ధి**

**- 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ప్రతి ఒక్కటి రూ.200 కోట్లతో**

**- 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభం**

**- అల్పాహారం, రవాణా, యూనిఫామ్ సదుపాయాలు**

**- జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం**

**- బోనకల్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం**






ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గురువారం బోనకల్ మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు డిప్యూటీ సీఎం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మొదట ఈ సైకిళ్ల పంపిణీని బాలికలకే పరిమితం చేయాలని భావించామని, తర్వాత 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురకూ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో మొత్తం 777 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు. విద్యార్థులు బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు. మానవ వనరుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పేదరికం కారణంగా ఎవరూ విద్యలో వెనుకబడ కూడదని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మాధ్యమంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉండడంతో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు సంపాదించుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యపై దృష్టి పెట్టకుండా ప్రజలను దోచుకున్నాయని విమర్శించారు. సర్వే ప్రకారం అభివృద్ధి సాధ్యమయ్యేది విద్య ద్వారానేనని స్పష్టం అయిందన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాలలో ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నివాసాలు, మైదానాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు తదితర అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు టై, షూస్, బెల్ట్, యూనిఫామ్ అందజేస్తామని తెలిపారు. వారానికి 3 రోజులు పాలు, 3 రోజులు రాగి జావ అందిస్తామని, నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20 లక్షల విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నామని, ఇందుకు అవసరమైన నిధులు బడ్జెట్‌లో కేటాయించామని తెలిపారు. జూన్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని అన్నారు. విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చని, అక్షరం గొప్ప ఆయుధమని అన్నారు. సమానత్వ సమాజ నిర్మాణానికి విద్య కీలకమని, అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదివితే ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం చేతుల మీదుగా మొత్తం 777 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సౌకర్యాలు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు సైకిళ్లు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త





కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం 16వ డివిజన్‌లో నీటి శుద్ధి కర్మాగారం పేరిట పేదలపై మెరుపు దాడి

**- బడా బాబులకు వంత, చిన్న, సన్నకారు రైతుల భూములపై బుల్డోజర్ రాజకీయాలు**

**- ఖమ్మం "పవర్" పాలిటిక్స్ లో హీరో ఇంజనీరింగ్ అధికారులే ...**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అభివృద్ధి పేరుతో పేదల్ని నాశనం చేయడమేనా ప్రభుత్వ లక్ష్యం? అనే నానుడి ఇప్పుడు నిజమే అంటున్నారు మేధావులు. ఖమ్మం నగరంలోని 16వ డివిజన్‌లో ప్రతిపాదించిన నీటి శుద్ధి కర్మాగారం ఇప్పుడు పేద రైతుల జీవితాలతో ఆటలాడుతోంది. భూ సేకరణ పేరుతో జరుగుతున్న వ్యవహారం పూర్తిగా పక్షపాతంతో నిండి ఉందని చిన్న, సన్న కారు రైతులు మండిపడుతున్నారు.

- బడా బాబులకు రక్షణ కవచం ఆ అధికారి పేదలపై దండయాత్ర ప్రభుత్వం, స్థానిక అధికారులు కలిసి బడా బాబుల భూములను కాపాడుతూ, బలహీన వర్గాల భూములనే టార్గెట్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- పవర్ ఉన్న వాళ్ల భూములకు తాకట్లేదు పేదల భూములపైనే బుల్డోజర్ నడుస్తోంది అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ జరిగేది ఒకటి, మంత్రులకు అధికారులు చెప్పేది మరోకటి అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఆ అధికారి ఇప్పుడు హీరో గా చెలామణి అవుతున్న సందర్భం తీవ చర్చకు దారితీసింది. ఇదంతా చూస్తే ఓ సామెత గుర్తు వస్తుంది. తలనే ఆడిస్తోంది ఎవ్వరూ అని తెలియక పెదలు తలలు పట్టుకుంటున్నారు.

- బంధుప్రీతి రాజ్యం అధికారుల అసలు ముఖం బయటపడిందా

ఈ ప్రాజెక్టులో స్థానిక అధికార పక్ష నాయకులు, ఇరిగేషన్ అధికారులు బంధుప్రీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.తమ అనుచరుల భూములను తప్పించి, సాధారణ రైతుల భూములను బలవంతంగా తీసుకుంటున్నారని బాధితులు చెబుతున్నారు.మా కడుపు కోసి అభివృద్ధి చేస్తారా పేద రైతుల ఆవేదన హృదయ విదారకంగా మారుతుంది. ఈ భూములు మా పిల్లల పెళ్లిళ్లకు కట్నంగా ఇచ్చాం, ఇప్పుడు వాటిని లాక్కుంటే మా కుటుంబాలు ఎలా బ్రతుకుతాయి? అంటూ మహిళలు విలపిస్తున్నారు. జీవనోపాధి కోల్పోతే కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ భూమి వదిలి పేదల భూములే ఎందుకు రైతులు స్పష్టంగా చెబుతున్నారు. ఇదే ప్రాంతంలో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమి ఉందని, అక్కడే కర్మాగారం నిర్మించాలని, అయితే, ఆ సూచనను పట్టించుకోకుండా పేదల భూములపైనే కన్నేసిన అధికారులు ఏ ప్రయోజనం కోసం ఇలా చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఆత్మహత్యల హెచ్చరిక, ప్రభుత్వం వినిపించుకుంటుందా పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. ఇక్కడ నిర్మాణం ఆపకపోతే ఆత్మహత్యలకు కూడా వెనకాడం అంటూ మహిళా రైతులు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇది సాధారణ ఆందోళన కాదు. జీవన మరణ సమస్యగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వానికి నేరుగా ప్రశ్నలు సంధిస్తున్న స్థానికులు. భూ సేకరణలో ఈ బహిరంగ పక్షపాతం ఎందుకు బడా బాబుల భూములను ఎందుకు కాపాడుతున్నారు పేదలే బలి కావాలా అభివృద్ధికి ప్రభుత్వ భూమి ఉండగా దానిని ఎందుకు వినియోగించడం లేదు ఇది అభివృద్ధి కాదు. అణచివేత ధోరణి అంటూ లబోదిబో మంటున్నారు. ప్రజల కోసం అనుకున్న ప్రాజెక్టు, ప్రజలనే రోడ్డున పడేస్తే అది అభివృద్ధి కాదు, అణచివేత మాత్రమే అవుతుంది అని చెప్పక తప్పదు. ఖమ్మం 16వ డివిజన్‌లో జరుగుతున్న ఈ వ్యవహారం, ప్రభుత్వ పాలనపై పెద్ద ప్రశ్నార్థక చిహ్నం వేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే, ఈ మంట పెద్ద ఉద్యమంగా మారడం ఖాయమని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- ఎర్రుపాలెంలో 648 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**

**- ఖమ్మం విద్యాశాఖ ఎఫ్.ఆర్.ఎస్. హాజరు లో రాష్ట్రంలో అగ్రస్థానం**

**- ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం**



ఖమ్మం, ఎర్రుపాలెం, నేటి శుభోదయ ::: విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు. విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించ బడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు. ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించ నున్నట్లు, అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్ఆర్ఎస్ హాజరులో విద్యార్థులు, సిబ్బంది పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ఖమ్మం విద్యాశాఖ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం వ్యవహారం

## ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు

## ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

ఏలూరు,ఏప్రిల్9: ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం వ్యవహారంలో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రవణ్ కుమార్ వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాజుతోపాటు మరో ఆరుగురు దేవస్థానం ఉద్యోగులను అరెస్ట్ చేశామని చెప్పారు. గురువారం ఏలూరులో డీఎస్పీ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. నిందితుల వద్ద నుంచి నకిలీ టికెట్ల ప్రింటింగ్‌కు ఉపయోగించిన ల్యాప్‌ట్యాప్, ప్రింటర్, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది మార్చి రెండో వారంలో ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నకిలీ దర్శనం టికెట్ల విక్రయం బహిర్గతమైంది. ఆలయంలో స్కానింగ్ పాయింట్ వద్ద కొన్ని దర్శనం టికెట్లు స్కాన్ కాకపోవడంతో ఈ వ్యవహారం బట్టబయలు అయింది. ఈ వ్యవహారంలో దేవస్థానం ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దేవాలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో సిబ్బంది తగు జాగ్రత్తలు పాటిస్తుంటారు. భక్తులు.. కౌంటర్‌లో టికెట్లు కొనుగోలు చేసి దేవాలయంలో ప్రవేశించి.. స్కానింగ్ పాయింట్ వద్ద భద్రతా సిబ్బందికి వాటిని ఇస్తారు. వారు ఈ టికెట్లను స్కాన్ చేసి భక్తులను దేవాలయంలోకి అనుమతిస్తారు. ఆలయంలో ఏఈవో కుమారుడు రాజు దేవాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రూ.200 టికెట్లను అతడు టికెట్ కౌంటర్‌లో విక్రయించాడు. అవి ఆలయంలో స్కానింగ్ పాయింట్ల వద్ద స్కాన్ చేస్తే.. టికెట్లు స్కాన్ కావడం లేదు. దీంతో ఈ విషయాన్ని దేవస్థానం ఉన్నతాధికారుల దృష్టికి భద్రతా సిబ్బంది తీసుకెళ్లారు. వారు వెంటనే రంగంలోకి దిగి.. కౌంటర్‌లో జారీ చేసిన టికెట్లను పరిశీలించారు. అవి 61 టికెట్లు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ టికెట్లు జారీ చేసిన రాజును దేవస్థానం అధికారులు ప్రశ్నించారు. అనంతరం ఈ వ్యవహారంపై పోలీసులకు దేవస్థానం ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఈ కేసులో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన ఎమ్మెల్యే

కాకినాడ,ఏప్రిల్9: కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రాజపుడి హై స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం పథకం అమలు విధానాన్ని తనిఖీ చేసినట్లు చెప్పారు. విద్యార్థులతో కలిసి స్వయంగా క్యూలైన్‌లో నిలబడిన ఎమ్మెల్యే.. భోజనం పెట్టించుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు అందరూ పాఠశాలలోనే భోజనం చేసేలా నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుడు, విద్యా కమిటీ ఛైర్మన్ బాజీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం చేయని పలువురు విద్యార్థులను కారణాలు అడిగి తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. పాఠశాలలో ఉన్న 540 మంది విద్యార్థులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ప్లేట్లను అందిస్తామన్నారు.

# సూరేపల్లిలో ప్రభుత్వ స్టాళ్ల పరిశీలన

## రాజముద్రతో కూడా పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ

బాపట్ల,ఏప్రిల్9: బాపట్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. గురువారం ఉదయం భట్టిప్రోలు మండలం సూరేపల్లి చేరుకున్న సీఎం... అక్కడ ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు. ప్రభుత్వ స్టాళ్లను సందర్శించారు. 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు. అమరావతి గెజిట్ వచ్చాక సీఎం మొదటి పర్యటనగా బాపట్లకు వచ్చారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వేమూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని.. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆగిన అభివృద్ధి ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కిందన్నారు. సీఎం ఆలోచనల మేరకు ఉద్యాన పంటలు పెంచడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. మూత పడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని.. ఈ ప్రాంతంలోని కాలువలు ఆధునీకరించాలని సీఎంను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు.


తాను లోక్‌సభ ప్యానెల్ స్పీకర్‌గా ఉన్నప్పుడు అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందిందని బాపట్ల ఎంపీ టి.కృష్ణ ప్రసాద్ అన్నారు. అన్ని పార్టీలు అమరావతి జై అంటే ఒక్క పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని తెలిపారు. వైసీపీ అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ సభ నుంచి బాయ్‌కాట్ చేసిందని విమర్శించారు. జగన్ వల్ల రాష్ట్ర అభివృద్ధి పాతికేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. చంద్రబాబు వల్లే మళ్లీ అమరావతి నిలబడిందని ఎంపీ తెలిపారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో భూములు లాక్కున్నారని మండిపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 'మీ భూమి – మీ హక్కు' పేరిట రక్షణ కల్పించిందని ఎంపీ కృష్ణప్రసాద్ వెల్లడించారు.

# కెసిఆర్ తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు చింతిస్తున్న జనం

## 27 నెలలుగా కాంగ్రెస్‌లో క్షోభ అనుభవించాను

## మీడియాతో మాజీమంత్రి జీవన్ రెడ్డి ఆవేదన



జజగిత్యాల,ఏప్రిల్9:తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు.

కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాలో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

## మంత్రి సీతక్క వ్యాఖ్యలు

మహబూబాబాద్,ఏప్రిల్9: తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి

: ఏలూరి శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాచలంలోని ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ భద్రాచలం లో ఏప్రిల్ 13 వ తేదీన టీజీఈజేఏసీ అధ్వర్యములో 'అభ్యర్థన సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు . గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలం దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రం దాని పరిసర ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామ పంచాయతీలను (పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు) తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని టీజీఈ జేఏసీ కోరుతున్నది. ఈ నేపథ్యంలో, ఈ నెల 13వ తేదీ, సోమవారం (ఏకాదశి) భద్రాచలంలోని పాత ఆర్ అండ్ బి బిల్డింగ్ మైదానంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భారీ "అభ్యర్థన సదస్సు" అన్ని ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులచే నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీల ప్రజలు వైద్య, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ సేవల కోసం వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు విలీనమైతేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. ఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు (తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క), ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు ఏ విధంగా పోరాడారో, అదే స్ఫూర్తితో ఈ విలీనం కోసం కూడా పోరాడాలని ఇది కేవలం రాజకీయ అంశం కాదు, భద్రాద్రి రామయ్య భూములను కాపాడుకోవడం, స్థానిక ప్రజల సౌకర్యం కోసం చేస్తున్న సామాజిక బాధ్యత అని, కేంద్ర ప్రభుత్వం, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి, శాస్త్రీయంగా ఈ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యావత్తు ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు అందరూ ప్రజా ప్రతినిధులని ప్రజలని ప్రజా సంఘాలని ఉద్యమ సంఘాలని విద్యార్థి సంఘాలని జర్నలిస్టుల్ని ప్రొఫెషనల్స్ అందరిని కూడా మేము ఉద్యోగ సంఘాలుగా సమన్వయం చేయడానికి ఒక దండకి దారం ఎలా ఉంటుందో అలా పని చేసేవాళ్ళమే. మీరు ముందు ఉండి నడిపియాలి ఈ ఐదు పంచాయతీలు కూడా వస్తేనే సంపూర్ణమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి రాముని రామాలయం డెవలప్ కావాలన్నా తెలంగాణ భవిష్యత్తు తూర్పు దిశగా పెరగాలన్న ఈ ఐదు గ్రామ పంచాయతీల కీలకం. ఈ ఐదు గ్రామ పంచాయతీలు కూడా సరైన రహదారులు గాని విద్యా వైద్య సౌకర్యాలు గాని ఇవన్నీ ఇబ్బందులు ఉన్నాయి వీటి పరిష్కారానికి ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలన్నారు. ఈ అభ్యర్థన సదస్సును విజయవంతం చేయవలసిందిగా అఖిల పక్ష నాయకులను, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను, జర్నలిస్టు మిత్రులను ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజీఈజేఏసీ సాదరంగా ఆహ్వానిస్తోందని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో భద్రాద్రి పునరేగీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజెఏసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య,హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు,యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్ , టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ బాధ్యులు బిక్కు, వెంకటరమణ, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయకుమార్, మున్సిపల్ అసోసియేషన్ సుధాకర్ బుర్రి వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీరస్వామి, హెచ్ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు రుక్మారావు, జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ కొప్పిశెట్టి సురేష్, పెన్షనర్స్ అసోసియేషన్ వేణు, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ బుర్రి వినోద్ కుమార్, మార్కెటింగ్ అసోసియేషన్ ఆంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అస్లాం, సయ్యద్ జిలాని, టీజీవో నాయకులు సూరంపల్లి రాంబాబు, తిరుపతిరావు, శ్రీకాంత్ , తాజుద్దీన్, గోపాలకృష్ణ కృష్ణార్జున తిరుపతిరావు, టీఎన్జీఓస్ మహిళా విభాగం చైర్ పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు,కోణార్, విక్కిర్యాల శ్రీనివాస్, జెడ్ ఎస్ జైపాల్ మల్లోజు వెంకన్న , పొట్ట పెంజర రామయ్య, కెవి రమణ రవికుమార్ తాళ్లూరు చంద్రశేఖర్, గుడిపూడి శ్రీనివాస్, ఎంవీ వీరయ్య, దుర్గాప్రసాద్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, గజ్జల మృదుల ఎర్ర రమేష్, అజ్మత్ బెగ్, గఫూర్, లింగం సురేష్ , టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, ఉద్యోగులు సకల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కొత్వాల్ గూడ పరిధిలోని అక్రమంగా నిర్వహిస్తున్న రెడీమిక్స్ ప్లాంటు

**పూర్తిగా 111జీఓ పరిధిలోకి వచ్చిన అక్రమ క్రషర్ మిషన్లు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం ఎందుకు.**

**శంషాబాద్ లో నిర్మాణాలకే కాదు పరిశ్రమలకు,ప్లాంట్లకు పూర్తిగా అనుమతుల్లేవు.**

**కానీ పలు సంస్థలు ఇక్కడ సుమారు ఇరవై వరకు ఆర్ఎంసీప్లాంట్ల ఏర్పాటుకు ఎవరి మద్దతు ఉంది.**

**కళ్లముందే పెద్దఎత్తున క్వారీ తవ్వకాలు చేపడుతున్నా..క్రషర్ మిషన్లు,రెడీమిక్స్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి:.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 9(నేటి శుభోదయ):శంషాబాద్ మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాదులో విలీనం అయ్యి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది.భూముల ధరలు ఆకాశాన్నంటాయి.రియల్టర్లు ప్రభుత్వ,ప్రైవేటు భూములే కాదు వాగులు,వంకలు,ఎత్తైన కొండలు,గుట్టలను కూడా వదలడం లేదు అని సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి డిమాండ్ చేశారు.గురువారం శంషాబాద్ మండల తహసిల్దార్ రవీందర్ దత్తును కలిసి కొత్వాల్ గూడ లో అక్రమంగా కొనసాగుతున్న రెడీమిక్స్,క్రషర్ మిషన్లపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తక్కువ ధరకు వాటిని కొను గోలు చేసి లేక్యూల పేరుతో ఎత్తైన నిర్మాణాలు చేపడుతున్నారన్నారు.వీటికి గ్రానైట్,కంకర,రోబోసాండ్ పెద్ద మొత్తంలో అవసరం ఉంటుందని.వీటి కొనుగోలుకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుండటంతో రియల్ ఎస్టేట్ కంపెనీలు పక్కనే ప్రభుత్వ,అసైన్డ్ భూముల్లోని కొండలు,గుట్టలపై కన్నేశాయని రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల,శంషాబాద్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి డిమాండ్ చేశారు.

ఇందుకు అధికారంలో ఉన్న కొంత మంది పెద్దల సహకారం కూడా లభిస్తుండటంతో యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నాయని వారు ఆరోపించారు.పైసా ఖర్చులేకుండానే విలువైన మట్టిని తమ సైట్లోకి తరలిస్తున్నారని తెలిపారు.జిలెటిన్స్టిక్స్తో కొండలను పిండి చేస్తున్నాయని వారు సూచించారు.

అక్కడే క్రషర్ మిషన్లు,రెడీమిక్స్ ప్లాంట్లను ఏర్పాటు చేసి,నిర్మాణాలకు అవసరమైన ముడిసరుకునంతా సప్లై చేస్తున్నారని తెలిపారు.అక్రమ మైనింగ్ ప్రభుత్వ ఆదాయానికి పెద్దమొత్తంలో గండి పడుతోందని సూచించారు.ఒక్క శంషాబాద్ మండల పరిధిలోనే 20 అక్రమ ఆర్ఎంసీ ప్లాంట్లు ఉన్నట్లు అంచనా.వీటిలో ఏ ఒక్కదానికి కూడా మైనింగ్ లీజు సహా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,లోకల్ బాడీ నుంచి నిరభ్యంతర పత్రం,తెలంగాణ విద్యుత్ తనిఖీ ప్రధాన అధికారి,రెవెన్యూ శాఖల నుంచి కనీస అనుమతులు లేవంటే ఆశ్చర్య పోనవసరం లేదు అని రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల,శంషాబాద్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి డిమాండ్ చేశారు.15 లక్షల క్యూబిక్ మీటర్ల మైనింగ్ చేపట్టి,ప్రభుత్వానికి కనీస ఫీజును కూడా చెల్లించడం లేదు అని పోరారోపించారు.అక్రమ క్రషర్ మాఫియా కనిపించడం లేదా శంషాబాద్..

జీవో 111 పరిధిలో చిన్న ఇల్లు కట్టడానికి సైతం అనుమతించని అధికారులకు అనుమతులు లేని అక్రమ క్రషర్ మాఫియా ఎందుకు కనిపించడంలేదని ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా శంషాబాద్ మండలం తాసిల్దార్ రవీందర్ దత్తు,రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిలు కలగజేసుకొని వీటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అక్రమ క్రషర్,రెడీమిక్స్ ప్లాన్లను మూసివేసే వరకు సిపిఐ పార్టీ తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.







# మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

## ఇప్పుడేమో మావిగన్ పేరుతో జోకర్‌గా మారారు

## వైఎస్సార్ పేరు తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు

## జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల



అమరావతి,ఏప్రిల్9: వైఎస్సార్ తన జీవిత కాలం వ్యతిరేకించిన బీజేపీకి దత్తపుత్రుడుగా జగన్ మారారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదేనా వారసత్వం అంటే అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా జగన్ మిగిలారని సెటైర్లు గుప్పించారు. సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిందేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మా నాన్న వైఎస్సార్ ప్రజాప్రస్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఈరోజుకి పదిలమని షర్మిల చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9, 2003లో చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం దాక ప్రజాహితమే పరమావధిగా వైఎస్సార్ చేపట్టిన1457 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందని తెలిపారు. ఈ పాదయాత్రకు 23 ఏళ్లని చెప్పారు. వారసులమని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పేరును వాడుకున్నారు తప్పితే.. ఆయన ఆశయాలకు వారసులు ఎందుకు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యాక కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ లైన్ వాడుకోవడం తప్పిస్తే, పూర్తి మద్యపాన నిషేధమని మాట ఇచ్చి, కల్తీ మద్యం అమ్మి 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారసులమని చెప్పుకొనే జగన్ కేవలం వైయస్సార్ పేరును మాత్రమే వాడుకున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ భావజాలం ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 'వైఎస్ఆర్ వ్యతిరేకించిన భాజపాకి దత్తపుత్రుడిగా ఎందుకు మారారు? ఎస్సీలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారు? మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలారు. వైయస్సార్ హయాంలో రాష్ట్రంలోనే ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మౌనంగా ఎందుకున్నారని షర్మిల ప్రశ్నించారు.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

## డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క వెల్లడి



ఖమ్మం,ఏప్రిల్9: కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# బాయ్ ఫ్రెండైనా ఉండాలి..బ్యాగ్రౌండ్ ఐనా ఉండాలి

## సినిమా ఛాన్సులపై పవన్ హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు

చలనచిత్ర రంగంలో తారలుగా రాణిం చాలని చాలా మందికి ఉంటుంది. అయితే అది అందరి వల్లా సాధ్యపడేది కాదు టాలెంట్ మాత్రమే ఉంటే చాలదు ఇంకా చాలా చాలా ఉండాలి. అలాంటి వాటిలో ఇటీవల బాగా చర్చనీ యాంశం అవుతున్న విషయం సినీ పరిశ్రమలో అప్పటికే స్థిరపడిన కుటుంబాలు, వారికి సంబంధీకులకే తప్ప బయటివారికి అండా దండా లభించవనేది. అందువల్లే బయటివారికి సినిమా రంగంలో అంత త్వరగా అవకాశాలు రావని, ఏదోలా వచ్చినా సక్సెస్ అయినా కూడా స్థిరపడడం కష్టమేనని బయటి నుంచి ఆ రంగంలోకి వచ్చిన వారి ఆరోపణ. అలా ఆరోపిస్తున్నవారిలో తాజాగా సీనియర్ నటి అమీషా పటేల్ కూడా చేరింది. కహోనా ప్యార్ హై సినిమాలో హృతిక్ రోషన్ తో పాటు తెరంగేట్రం చేసిన ఈ నటి ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. పవన్ కళ్యాణ్ సరసన బద్రి, నాని, నరసింహుడు, పరమవీర చక్ర..సినిమాలతో తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. ఆ తర్వాత అకస్మాత్తుగా సినిమాలకు దూరమైన అమీషా ఐదు సంవత్సరాల విరామం తర్వాత 2023లో సన్నీ డియోల్, ఉత్కర్ష్ శర్మతో కలిసి గదర్ 2 చిత్రంతో తిరిగి తెరపైకి వచ్చింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ దగ్గర రూ.686 కోట్లు వసూలు చేసి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత ఆమె చివరిగా 2024లో విడుదలైన తౌబా తేరా జల్వా చిత్రంలో కనిపించింది. ఈ చిత్రానికి విమర్శకుల నుంచి ప్రతికూల సమీక్షలు వచ్చాయి, కానీ అమీషా నటనకు మాత్రం ప్రశంసలు లభించాయి. ఆ తర్వాత మళ్లీ తన తదుపరి ప్రాజెక్ట్ గురించి అమీషా ఇంతవరకూ ప్రకటించలేదు. ఎన్ని హిట్ సినిమాల్లో చేసినా అమీషాకు రావాల్సినంత స్టార్ డమ్ రాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను టాప్ హీరోయిన్ కాకపోవడానికి కారణమైన సినిమా పరిశ్రమ పరిస్థితులపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాల్ని వ్యక్త పరచింది. తన మనస్తత్వం కారణంగా సినీ పరిశ్రమ లోపలి వ్యక్తులు తనను ఇష్టపడరని అమీషా చెప్పింది, సినీరంగంలో రాణించాలంటే ఏదో ఒక శిబిరానికి చెందిన వారై ఉండాలంది. ‘ నేను శిబిరాలకు చెందినదానిని కాదు, వారితో పంచుకోవడానికి నాకు దురలవాట్లు లేవు. మందు తాగను, సిగిరెట్ త్రాగను లేదా పని కావాలని మస్కా-లగావో (కాకాపట్టడం లాంటివి) చేయను నా అర్హత ప్రకారం నాకు ఏది దొరికితే అది నాకు లభిస్తుంది. ఆ కారణంగా వారు నన్ను ఇష్టపడరు. అయినా సరే నేను లొంగిపోను.’ అంటూ తేల్చి చెప్పేసింది. తనకు తొలి చిత్రం అవకాశం కూడా అతి కష్టమ్మీద వచ్చిందని అంది. ‘కహో నా... ప్యార్ హై’ సినిమా కోసం తాను మొదటి ఎంపిక కాదని, తొలుత కరీనా కపూర్ ను ఎంచుకున్నారని తెలిపింది. అయితే నిర్మాత రాకేష్ రోషన్ కు



కరీనా కపూర్‌తో విభేదాలు వచ్చాక ఆమె ప్రవర్తన పట్ల అసంతృప్తి వచ్చిన కారణంగా ఆమెను ఆ సినిమా నుంచి తొలగించిన తర్వాత మాత్రమే తనకు ఆ అవకాశం వచ్చిందని ఆమె గుర్తుచేసుకుంది. పరిశ్రమ లో సన్నిహితుడో, భాగస్వామి లేనప్పుడు ఒంటరిగా అందులో ఇమడడం చాలా కష్టం అంటోందామె. ‘సినిమా పరిశ్రమకు చెందిన ఓ బాయ్‌ఫ్రెండ్ లేదా ఒక భర్త లేనప్పుడు ఆ అమ్మాయి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మీరు పవర్ ఫుల్ కపుల్‌గా లో ‘సగం’ కానప్పుడు రాణింపు చాలా కష్టం. ఎందుకంటే మీకు మద్దతు ఇచ్చే వ్యక్తులు ఉండరు. మిమ్మల్ని సమర్థించడానికి ఎటువంటి కారణం లేదు కదా ఆఫ్టాల్.. మీరు బయటి వ్యక్తి.” అంటూ ఆమె వ్యాఖ్యానించింది.

# ‘ఏఐ’ ముద్ర..పడాల్సిందే

పాదించిన పార్లమెంటరీ కమిటీ

డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలు ప్రపంచాన్ని కలవర పెడుతున్న అతిపెద్ద సమస్య. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఉపయోగించి రూపొందించే ఈ కంటెంట్ విషయంలో మన దేశం కఠిన నియమాలు తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తోంది. నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతో పార్లమెంటరీ కమిటీ కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. వీడియోలను రూపొందించే కంటెంట్ క్రియేటర్లకు లైసెన్స్ తోపాటు.. వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వెల్లడించే లేబులింగ్ వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి.. లోక్‌సభ సభ్యుడు నిషికాంత్ దూబే నేతృత్వంలో ఏర్పాటుచేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవలే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఒక ముసాయిదా నివేదికను సమర్పించింది. నకిలీ వార్తలను వ్యాప్తి చేయడానికి ఏఐని ఉపయోగించే వ్యక్తులు లేదా కంపెనీలను గుర్తించి, విచారించడానికి కఠినమైన సాంకేతిక, చట్టపరమైన నియ మాలను అమలు చేయాలని కమిటీ తన నివేదికలో వెల్లడించింది. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి వస్తే.. భారత్‌లో కంటెంట్ క్రియేటర్స్ ఏఐని ఉపయోగించే విధా నం పెద్ద ఎత్తున మారుతుందని, అలాగే పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందన్నది నిపుణుల మాట. ఏఐతో రూపొందిన తప్పుడు సమాచారం విషయంలో శిక్షా నిబంధనలను సవరించాలని, జరిమానాలను పెంచాలని కమిటీ తన నివేదికలో కోరింది. ‘ఏఐతో అభివృద్ధి చేసినట్టు తెలిపే సమాచారంతో వీడియోలు, చిత్రాలు, ఇతర అంశాలను ప్రజలు సులభంగా గుర్తించగలుగుతారు. అంతేకాకుండా నకిలీ వార్తలను వ్యాప్తి చేసిన బాధ్యులను సులభంగా పట్టుకోవచ్చు’ అని కమిటీ తెలిపింది.



మీడియాకు విన్నపం

నకిలీ వార్తలను కట్టడి చేసేందుకు బలమైన అంతర్గత రక్షణ చర్యలను చేపట్టాలని మీడియా సంస్థలను కూడా పార్లమెంటరీ కమిటీ కోరింది. సమాచారం నిజమేనా కాదా అన్నది తెలుసుకునే కఠిన తనిఖీ వ్యవస్థ, వార్తా ప్రసారంలో నాణ్యత, కచ్చితత్వం ప్రమాణాలను కాపాడే అంబుడ్స్‌మన్ ను నియమించాలని సూచించింది. మోసపూరిత కంటెంట్ సులభంగా వైరల్ అయ్యే యుగంలో ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడానికి ఇలాంటి చర్యలు చాలా అవసరమని అభిప్రాయపడింది. డీప్‌ఫేక్ సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. నకిలీ ప్రసంగాలను అడ్డుకోగలబీ డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలను గుర్తించగల సాధనాలను అభివృద్ధి చేయడానికి రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది.

నమ్మదగినవిగా మారతాయి

కంటెంట్ అభివృద్ధి విషయానికొస్తే ప్రతిపాదిత నిబంధనలు.. క్రియేటర్లను అడ్డుకునే ప్రయత్నం ఎంత మాత్రమూ కాదనీ, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నది నిపుణుల మాట. క్రియేటర్లు చేయాల్సిందల్లా తమ వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వీక్షకులకు కనిపించేలా వెల్లడించాలి. ఏఐతో రూపొందిన కంటెంట్‌తో నకిలీ వార్తలను వ్యాప్తి చేసే, పెట్టుబడి పెట్టే సృష్టికర్తలు, కంపెనీలను అడ్డుకోవడమే ఈ నిబంధనల లక్ష్యం. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందితే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందరికీ మరింత పారదర్శకంగా, నమ్మదగినవిగా మారతాయి.

10 కోట్లకు పైగా చానళ్లు

భారత్‌లో 10 కోట్లకు పైచిలుకు యూట్యూబ్ చానళ్లు ఉన్నట్టు సమాచారం. అయితే ఇందులో 7 లక్షల మంది క్రియేటర్లు మాత్రమే ఆదాయార్జన చేస్తున్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్.. ఈ సామాజిక మాధ్యమాలను వేదికలుగా చేసుకుని కోట్లాది మంది కంటెంట్ క్రియేటర్లు ఉన్నారు. రోజూ కోట్లాది వీడియోలు, చిత్రాలు పోస్ట్ చేస్తుంటారు. ఇంతటి విశాలమైన సామాజిక మాధ్యమాల ప్రపంచంలో తప్పుడు సమాచారం కట్టడి ఆషామాషీ వ్యవహారం కాదు. కానీ పార్లమెంటరీ కమిటీ నిబంధనలు కఠినంగా అమలైతే కొంతైనా మార్పు రావడం ఖాయం అన్నది నిపుణుల మాట. భారత్‌లో కట్టడి చేస్తాం సరే.. అంతర్జాతీయంగా వచ్చి పడే కంటెంట్‌ను ఎలా నియంత్రిస్తారన్నది ముందున్న సవాల్. సాధారణంగా సినిమా ప్రారంభంలో ‘చిత్ర నిర్మాణంలో జంతువులకు, పక్షులకు ఎలాంటి హానీ చేయలేదని, గ్రాఫిక్స్ ఉపయోగించాం’ అని ఓ ప్రకటన ఇస్తారు. అదే తరహాలో ఇప్పుడు.. కంటెంట్ ఏఐతో సృష్టించినట్టు వెల్లడించాల్సి ఉంటుంది. ఏఐతో కంటెంట్ సృష్టించినట్టుగా వెల్లడించాలన్న తప్పనిసరి నిబంధన చైనాలో ఉంది. యూరోపియన్ యూనియన్ గతేడాది ఏఐ యాక్ట్‌ను అందుబాటులోకి తెచ్చి దశలవారీగా అమలు చేస్తోంది.



## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారు తున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.

# ‘స్పైడర్’ ఫెయిల్..

## ఎప్పుడూ లేనంత బాధ అనుభవించా



ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్‌సింగ్ ఒకప్పుడు మన టాలీవుడ్ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. మన హీరోల్లో ఉండే ప్రత్యేకతలను వెల్లడించారు. తనకు గుర్తింపు రావడానికి తెలుగు సినిమానే కారణమన్నారు. అలాగే తన కెరీర్‌లో ‘స్పైడర్’ ఊహించని అనుభవాన్ని ఇచ్చిందన్నారు. “నేను టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించాను. వరుసగా 8,9 హిట్స్ వచ్చాయి. కానీ, ‘స్పైడర్’ ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. అంచనాలు తారుమారైనప్పుడు ఎంత బాధ ఉంటుందో ఆ సినిమాతో అనుభవించాను. దాన్ని ఒక పాఠంగా భావించాను” అని రకుల్ తెలిపారు. అప్పటి నుంచి స్క్రిప్ట్ ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మన హీరోల గురించి రకుల్ ఏమన్నారంటే..

“ఎన్టీఆర్: సహజ నటుడు. మంచి డ్యాన్సర్. ఆయనకు రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎంత కష్టమైన స్టెప్ అయినా క్షణాల్లో నేర్చుకుంటారు. అల్లు అర్జున్: బన్నీ ఎప్పుడూ తెలుగు ఇండస్ట్రీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని ఆలోచిస్తూ ఉంటారు. టీమ్ వర్క్‌ను ప్రోత్సహిస్తారు. అది చాలా గొప్ప లక్షణం.

రామ్ చరణ్: ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం. సెట్‌లో సరదాగా ఉంటారు. పెద్ద స్టార్ అయినప్పటికీ అందరితో సరదాగా ఉంటారు. మహేశ్ బాబు: మహేశ్ కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. పిల్లలతో ఆయన వ్యవహరించే తీరే ఆయనేంటనేది చెబుతుంది. మనసున్న మనిషి. ఫ్యామిలీని, కెరీర్‌ను రెండింటినీ చక్కగా బ్యాలెన్స్ చేస్తారు” అని రకుల్ పంచుకుంది. ఈ హీరోలందరితో రకుల్ నటించిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌తో కలిసి ‘నాన్నకు ప్రేమతో’లో కనిపించారు. అల్లు అర్జున్ సరసన ‘సరైనోడు’తో మెప్పించారు. రామ్ చరణ్ సరసన ‘ధృవ’, మాహేశ్ బాబుతో ‘స్పైడర్’లో నటించారు.

## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి

### అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని ‘ఇచట వాహనములు నిలుపరాదు’ అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత ‘ఖిలాడి’, ‘హిట్ 2’, ‘గుంటూరు కారం’ వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల



కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



